ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 33.0
కనిష్ఠం : 25.0



కొసాయిగుంపు ఆదివాసీలకు ఈ మురుగునీరే దిక్కు..

డయేరియా..

కుక్కునూరు మండలంలో విజృంభణ

- రెండు గ్రామాల్లో పదమూడు మందికి అస్వస్థత
- రెండు రోజుల్లో ఒకే గ్రామంలో ఇద్దరి మృతి
- బాధిత గ్రామాల్లో ఐటీడీఏ పీవో పర్యటన..
- ఆస్పత్రులకు బాధితుల తరలింపు
- గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు
- మురుగు నీరే తాగునీరు..
- దయనీయంగా మారిన ఆదివాసీల జీవితాలు

కుక్కునూరు, మే 16 : మండుతున్న ఎండలు... దాహర్తి తీర్చుకునేందుకు గ్రామాల్లో చేతిపంపులు లేవు... గ్రామానికి దూరంగా ఉన్న వాగులో ఒక గుంతలో ఈగలు, పురుగులు వాలి కలుషితమైన నీరే ఆదివాసీలకు తాగునీరు. ఆ నీటిని తాగుతున్న వాళ్లకు కడుపునొప్పి ప్రారంభమై వాంతులు, విరేచనాలతో అనారోగ్యానికి గురవుతున్నారు. మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో డయేరియా చాప కింద నీరులా విస్తరిస్తోంది. బుధవారం కురుములతోగులో డయేరియా బయట పడగా గురువారం సమీపం మరో గ్రామం కొసాయిగుంపు లోను డయేరియా కేసులు వెలుగుచూశాయి. కురుములతోగు గ్రామంలో 10 మంది, కొసాయిగుంపులో ముగ్గురు డయేరియా బారినపడ్డారు. బుధవారం కురుములతోగుకు చెందిన మడకం బుజ్జమ్మ (65) మృతి చెందగా రాత్రి పొద్దుపోయిన తర్వాత అదే గ్రామానికి చెందిన మడకం దేవరాజు (8) భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మృతి చెందాడు. ఆ గ్రామానికి చెందిన ఊకే భీమమ్మ, మడకం రాము, మడకం జ్యోతి, ఊకే దూలయ్య, ఊకే రాము, ఆరునెలల మడకం సంజన, పునెం గంగమ్మతో పాటు మరికొందరిని అమరవరం, భద్రాచలం ఏరియా ఆస్పత్రులను తరలించారు. పూనెం సోని, మొడియం ఇరమమ్మ, కొంతమంది కోలుకున్నారు. వారికి గ్రామంలోనే వైద్యం అందిస్తున్నారు. కొసాయిగుంపుకు చెందిన సోడే గంగమ్మ, మడివి ఇరిమి, చోడే మనీషాలను భద్రాచలం ఆస్పత్రికి తరలించారు.



వాంతులు విరేచనాలతో బాధపడుతున్న గంగమ్మ



అనారోగ్యంతో ఉన్న చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ అనంత్



మృతి చెందిన మడకం దేవరాజు

● ఐటీడీఏ పీవో పర్యటన



బాధిత ఆదివాసీ గ్రామాల్లో కేఆర్ పురం ఐటీడీఏ పీవో సూర్యతేజ గురువారం పర్యటించారు. గ్రామాల్లో పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఆదివాసీలు తమ వేదనను వినిపించారు. దీనికి పీవో స్పందిస్తూ వారిని అన్ని విధాలు ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో చేతి బోర్లు వేస్తామన్నారు. అప్పటి వరకు మినరల్ వాటర్ అందిస్తామని, ప్రభుత్వం తరపున మూడు రోజుల పాటు ఆహారం అందిస్తామన్నారు. గ్రామాల్లోనే ఉండి వారికి పూర్తిగా తగ్గే వరకు మెడికల్ క్యాంపు నిర్వహించి వైద్య సేవలందించాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. జిల్లా వైద్యాధికారి, మలేరియా అధికారి, స్థానిక అధికారులు గ్రామంలో పర్యటించారు.



అనారోగ్యంతో ఉన్న గిరిజన మహిళకు చికిత్స అందిస్తున్న వైద్య సిబ్బంది

● కన్నతల్లి ఆస్పత్రిలో.. మరో తల్లి ఒడిలో చిన్నారి



కురుములతోగుకు చెందిన మండకం జ్యోతి అనారోగ్యంతో ఉండడంతో ఆమెను భద్రాచలం తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే ఆమె రెండు నెలల చిన్నారిని ఇంటి వద్దే వదిలేసింది. ఇంటి పక్కనే ఉన్న మడకం సోమమ్మ ఆ చిన్నారికి తన పాలు ఇస్తూ తల్లిలా మారి కాపాడుతోంది. దయనీయమైన పరిస్థితి ఏమిటంటే సోమమ్మ ఆరునెలల కూతురు మడకం సంజన కూడా విరోచనాలతో బాధ పడుతోంది. ఒక పక్క కన్నకూతురిని చూసుకుంటూ మరో పక్క ఇంకో చిన్నారికి మాతృత్వాన్ని పంచుతోంది.

అప్పు కోసం తిరుగుతున్నా..



ఆరునెలల నా కూతురు శాంతి వాంతులు, విరేచనాల బారిన పడడంతో ఉప్పేరులో ఉన్న ఆర్ఎంపీ వైద్యుని దగ్గరకు తీసుకెళ్లాను. తగ్గకపోవడంతో ఆర్ఎంపీ సూచించిన భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించాం. ఇప్పటికి రూ.25 వేలు ఖర్చు చేయగా మరో రూ.30 వేలు అవుతుందని ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. ఆ డబ్బుల కోసం గ్రామానికి వచ్చి స్థానిక రైతుల దగ్గర అప్పు కోసం తిరుగుతున్నా. బిడ్డను రక్షించుకునేందుకు నా వద్ద డబ్బు లేదు.

- కల్లూరి బొజ్జి, కురుములతోగు

మృతదేహం ఇచ్చేందుకు రూ.7వేలు అడిగారు..



మా జీవితాల దయనీయంగా మారాయి. బుధవారం రాత్రి భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మడకం దేవరాజు చనిపోతే మృతదేహం కోసం వెళ్లాం. రూ.7వేలు ఇస్తేనే శవం ఇస్తామని ఆస్పత్రి సిబ్బంది చెప్పారు. చివరికి మా పరిస్థితి చెప్పి రూ.2వేలు చెల్లించి శవాన్ని తీసుకొచ్చాం. గ్రామంలో 150 మంది ఉన్నాం. గుక్కెడు నీటి కోసం అల్లాడిపోతున్నాం. మమ్మల్ని పట్టించుకునేవారే లేరు.

- మడకం మల్లేష్, కురుములతోగు

మమ్మల్ని పట్టించుకునే వారే లేరు.



గ్రామంలో 70 మంది వరకు ఉన్నాం. మురుగు నీరే మాకు తాగునీరు. స్నానం చేయాలంటే రెండు కిలోమీటర్ల దూరం వెళ్ళి వాగులో చలమ తీసుకుని ఆ నీటితోనే స్నానం చేయాలి. గుక్కెడు నీరు దొరక్క పసిపిల్లలు ఏడుస్తుంటే చేసేది లేక ఆ మురుగునీరే పడుతున్నాం. ఆధార్, రేషన్, ఓటు కార్డు ఉన్నాయి. కానీ మమ్మల్ని మనుష్యులుగా గుర్తించడం లేదు.

- మడిమి దేవరాజు, కొసాయిగుంపు



వట్లూరు సిద్ధార్థ విద్యాలయంలో విద్యార్థినుల హాల్ టిక్కెట్ల పరిశీలన

ప్రశాంతంగా ఈఏపీ సెట్ పరీక్షలు

ఏలూరు రూరల్, మే 16 : ఇంజనీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్, యూజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఈఏపీ సెట్ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆన్‌లైన్‌లో విధానంలో జరిగే పరీక్షలు ఈనెల 23 వరకు జరుగుతాయి. ప్రశాంత వాతావరణంలో గురువారం పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి సెషన్ పరీక్ష ప్రారంభమైంది. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు రెండో సెషన్‌గా పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం బైపీసీ గ్రూప్‌కి పరీక్షలు జరుగుతాయి. 18 నుంచి 23 వరకు ఇంజినీరింగ్ విభాగానికి పరీక్షలు జరుగుతాయి. ఒక్క నిమిషం నిబంధనను అధికారులు పక్కాగా అమలు చేశారు. విద్యార్థులను పరీక్షా కేంద్రం లోపలకు గంటన్నర ముందుగానే అనుమతించారు. ఉదయం 7 గంటల నుంచే విద్యార్థులు పరీక్షా సెంటర్ల వద్ద బారులు తీరి కనిపించారు. హాల్‌టిక్కెట్‌తో పాటు ఫొటో గుర్తింపు కార్డులను తనిఖీ చేశారు. జిల్లాలో ఏలూరు సి.ఆర్.ఆర్, రామచంద్ర, ఇంజినీరింగ్ కళాశాల, సిద్ధార్థ క్వెస్ట్ కళాశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 480 మందికి 446 మంది హాజరు కాగా 34 మంది గైర్హాజరైయ్యారు. మధ్యాహ్నం సెషన్‌లో 478 మందికి 442 మంది హాజరు కాగా 36 మంది గైర్హాజరయ్యారు.

24 నుంచి ఇంటర్, టెన్త్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు : డీఆర్వో



ఏలూరు కలెక్టరేట్, మే 16 : ఇంటర్మీడియట్, పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్వో డి.పుష్పమణి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ఇంటర్మీడియట్, 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జిల్లా కమిటీ సభ్యులు, విద్యాశాఖ, పోలీస్, విద్యుత్, ఆర్టీసీ తదితరశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈనెల 24 నుంచి ఇంటర్, 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయ న్నారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు 24 నుంచి జూన్ 1వ తేదీ వరకు జరుగుతాయని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వీటిలో మొదటి, రెండవ సంవత్సరానికి సంబంధించి 12,797 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. మొదటి ఏడాది జనరల్ కింద 7,744, ఒకేషనల్ కింద 920 మంది మొత్తం 8,664 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. రెండోసంవత్సరం జనరల్ కింద 3,209, ఒకేషనల్ 924 మంది మొత్తం 4,133 మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు తెలిపారు. జూన్ 6న ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్, 7న ఎన్విరాల్‌మెంట్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 24 సెంటర్లలో 12,797 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. 10వ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుంచి జూన్ 3వరకు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలకు 11,533 మంది విద్యార్థులు హాజరవుతారని, బాలురు 6,970, బాలికలు 4,563 మంది ఉన్నారన్నారు. 50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా సమయానికి గంట ముందే కేంద్రాలకు విద్యార్థులు హాజరు కావాలని సూచించారు. పరీక్షలు జరిగే తేదీల్లో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు. సమావేశంలో డీవైఈవో, కన్వీనర్ డి.ప్రభాకర్‌రావు, డీఈవో అబ్రహం, ఎంహెచ్‌వో మాలతి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి అవస్థలు

- జిల్లాలో పోలింగ్ జాప్యం..
- పోలింగ్ సిబ్బందికి తప్పని ఇబ్బందులు
- పలుచోట్ల భోజనాల కోసం ఎదురుచూపులు

ఏలూరు సిటీ, మే 16 : సార్వత్రిక ఎన్నికల్లో ఈసారి పోలింగ్ ప్రక్రియ కొంత ఆలస్యమైంది. దీంతో పోలింగ్ సిబ్బందికి ఇబ్బందులు తప్పలేదు. ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియలో జిల్లాలోని కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ అర్ధరాత్రి వరకు కొనసాగింది. సిబ్బంది పోలింగ్ సామగ్రిని తీసుకుని ఏలూరు జిల్లా వట్లూరులోని సర్ సీఆర్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడానికి చాలా ఆలస్యమైంది. అక్కడ పోలింగ్ సామగ్రిని అప్పగించి తిరిగి తమ స్వస్థలాలకు వెళ్లడానికి మంగళవారం తెల్లవారుఝాము వరకు సమయం పట్టిందని సిబ్బంది చెబుతు న్నారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కొన్ని ప్రాంతాల్లో సిబ్బందికి భోజన సదుపాయాలు అంతంత మాత్రంగానే ఉండడంతో సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. స్ట్రాంగ్‌రూమ్ , రిసెప్షన్ సెంటర్ వద్ద మాత్రం భోజనాలు ఏర్పాటు చేసినా అర్ధరాత్రి దాటిన తర్వాత సిబ్బంది అక్కడ భోజనాలు చేయడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈసారి ఎన్నికలలో అధికారులు సమర్థవంతంగా ఏర్పాట్లు చేసినా కొన్ని గ్రామాల్లో పోలింగ్ ప్రక్రియ ముగిసినా వారికి భోజనాలు ఏర్పాటు చేయలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పోలింగ్ ప్రక్రియ ఆలస్యమవుతుందని అక్కడ అధికారులు ముందస్తుగా భోజన ఏర్పాట్లు చేసి ఉంటే తమకు ఇబ్బందులు తప్పేవని పలువురు సిబ్బంది పేర్కొన్నారు. ఒక గ్రామంలో ఆరు బూత్‌లు ఉంటే అక్కడ ఐదు బూత్‌లకు సంబంధించి 7గంటలకే పోలింగ్ పూర్తయినా మిగిలిన ఆ ఒక్క బూత్ పోలింగ్ పూర్తయ్యే వరకు మిగిలిన సిబ్బంది అక్కడ ఉండాల్సిందే. దీంతో ముందుగా పోలింగ్ ప్రక్రియ బూత్‌ల వారు మిగిలిన బూత్‌లో పోలింగ్ పూర్తయ్యే వరకు అక్కడ వేచిఉండాల్సి రావడంతో తీవ్ర అసౌక ర్యానికి గురయ్యారు. జిల్లాలోని దెందులూరు, నూజివీడు, పోలవరం, ఉంగుటూరు, చింతలపూడి తదితర నియోజకవర్గాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో రాత్రి 9గంటల నుంచి రాత్రి 11గంటల తర్వాత వరకు పోలింగ్ ప్రక్రియ జరిగింది. అక్కడ సిబ్బంది పోలింగ్ సామగ్రిని తరలించడం చాలా ఆలస్యమైంది. గతంలో జరిగిన ఎన్నికలలో సాధారణంగా పోలింగ్ ప్రక్రియ 7గంటలకే పూర్తయ్యేది. అయితే ఓటర్లలో చైతన్యం రావడం, ప్రవాస ఓటర్లు ఓటు వేయడానికి రావటంతో పోలింగ్ ప్రక్రియలో ఓటర్లు పోటెత్తారు.. అదీగాక ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో పోలింగ్ ప్రక్రియలో సాయంత్రం సమయంలోనే ఎక్కువ మంది పోలింగ్ కేంద్రానికి రావడం, చాలా మంది ఓటర్లు పోలింగ్ ముగిసే సమయంలో రావడంతో క్యూలైన్లలో ఉన్నవారందరికీ ఓటు హక్కు కల్పించాల్సి ఉండడంతో పోలింగ్ ఆలస్యమైందని చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈవీఎంలు వద్ద ఓటింగ్‌కు ఈసారి ఎక్కువగానే సమయం పట్టిందని చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ ప్రారంభించిన సమయంలో ఈవీఎంలు మొరాయించడంతో ఆయా పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కొంత ఆలస్యం అయింది. రాత్రి 9గంటలకు పోలింగ్ పూర్తయినా రవాణా వాహనాలు వచ్చి పోలింగ్ సామగ్రిని స్ట్రాంగ్ రూమ్‌కు చేర్చడానికి అర్ధరాత్రి వరకు సమయం పట్టింది. పోలింగ్ ప్రక్రియ రాత్రి 11 గంటల నుంచి అర్ధరాత్రి 12 వరకు జరిగితే వారు పోలింగ్ సామగ్రిని తీసుకుని స్ట్రాంగ్ రూమ్‌కు వెళ్లటానికి తెల్లవారుఝాము అయిందని కూడా చెబుతున్నారు. జిల్లాలోని చింతలపూడి నియోజకవర్గంలో పరిశీలిస్తే రేచర్ల , ప్రగడవరం, మల్లాయిగూడెం, రంగాపురం, భోగోలు, మఠంగూడెం, జలపాలవారిగూడెం ప్రాంతాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో రాత్రి 11 గంటల తర్వాత పోలింగ్ ప్రక్రియ పూర్తయింది. ఆయా పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ బూత్‌లలో పోలింగ్ సామగ్రిని స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడానికి అర్ధరాత్రి దాటిందని చెబుతున్నారు. ఇలా జిల్లాలోని పలు నియోజకవర్గాలలో పోలింగ్ ఆలస్యం కావడం వల్ల పోలింగ్ సిబ్బంది తీవ్ర అలసటకు గురయ్యారు. పోలింగ్ సామగ్రిని తీసుకునే రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బది కోసం అధికారులు ఏర్పాటు చేసినా అర్ధరాత్రి సమయం దాటడంతో కొంత మంది భోజనాలు చేయలేకపోయారు. వారికి పోలింగ్ కేంద్రాల వద్దే భోజన సౌకర్యం కల్పిస్తే బాగుండేదని కొంతమంది సిబ్బంది తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.



పెదపాడు నెంబరు- 188 పోలింగ్ బూత్‌లో సోమవారం రాత్రి ఓటు వేసేందుకు క్యూలో ఓటర్లు (ఫైల్)



పోలింగ్ అనంతరం సోమవారం రాత్రి ఏలూరు సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూము వద్దకు ఎన్నికల సామగ్రిని తీసుకొస్తున్న సిబ్బంది (ఫైల్)

● ఎన్నికల విధుల రెమ్యునరేషన్ ఇప్పించండి..



ఏలూరు కలెక్టరేట్, మే 16: ఎన్నికల విధులు నిర్వహించిన పీవో, ఏపీవో, డీపీవోలకు రెమ్యునరేషన్ ఇప్పించాలని కోరుతూ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం డీఆర్వోను కలిసి వినతిపత్రం అందజేశారు. వేసవి సెలవుల్లో ఎన్నికల శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొన్న తేదీలతో పాటు ఈనెల 12,13,14 తేదీలకు డ్యూటీ సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. చాలా పోలింగ్‌స్టేషన్‌లలో వెయ్యినుంచి 1200 ఓట్లు కేటాయించారని, దీనివల్ల పోలింగ్ సిబ్బందిపై ఒత్తిడి పెరిగిందన్నారు. భవిష్యత్ ఎన్నికల్లో పోలింగ్‌స్టేషన్‌లు పెంచి తగిన సిబ్బందిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సామగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చక్కగా అందజేశారని, కాని ఎలక్షన్లు ముగిసిన అనంతరం రిసీవింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారని ఆమె దృష్టికి తీసుకువెళ్ళారు. ఎన్నికల మెటీరియల్ ఆయా నియోజకవర్గాల కేంద్రాల్లోనే తీసుకునే విధంగా భవిష్యత్‌లోనైనా ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

భారీగా పెరిగిన పోలింగ్ శాతాలు

జిల్లాలో 83.68 శాతం పోలింగ్.. పోస్టల్ బ్యాలెట్‌తో కలిపితే 84.83 శాతం పోలింగ్

గత ఎన్నికలలో జిల్లాలో 83.75 శాతం మాత్రమే..

ఏలూరు సిటీ, మే 16 : జిల్లాలో ఈసారి సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రసవత్తరంగా జరిగింది. సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ ఆద్యంతం పోలింగ్ బూత్‌లు రద్దీగానే కనిపించాయి. ఏ పోలింగ్ బూత్ చూసినా బారులు తీరిన ఓటర్లు, పోలింగ్ ముగిసే 6గంటల సమయానికి కూడా జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌లలో క్యూలైన్లలో వందలాది మంది ఓటర్లు ఓటు వేయడం కోసం ఎదురుచూశారు. గతంలో వలె ఎండ తీవ్రత కారణంగా మధ్యాహ్నం సమయంలో పోలింగ్ లో రద్దీ ఏ మాత్రం తగ్గలేదు. ఈసారి ఎన్నికలలో ఏలూరు జిల్లాలో జరిగిన పోలింగ్ తీరు పరిశీలిస్తే కేవలం 15 శాతం మంది ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోలేదు. మిగిలిన ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవటం జరిగింది. జిల్లాలో 83.68 పోలింగ్ శాతం నమోదు కాగా పోస్టల్ బ్యాలెట్‌తో కలిపితే మొత్తంగా 84.83 పోలింగ్ శాతం నమోదయింది. ఈసారి యువ ఓటర్లు బాగా పెరిగారు. గతంతో పోలిస్తే ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరగడంతో పోలింగ్ శాతం కూడా పెరిగింది.

2019, 2024లో పోలింగ్ శాతాలు

నియోజకవర్గం	2019	2024
ఉంగుటూరు	87.30	87.75
దెందులూరు	85.12	86.11
ఏలూరు	68.39	70.17
పోలవరం	86.91	85.95
చింతలపూడి	82.56	81.64
నూజివీడు	87.42	87.94
కైకలూరు	88.57	87.32
జిల్లా మొత్తం	83.75	84.83

పెరిగిన శాతం : 1.08 శాతం



2024 నియోజకవర్గాల వారీగా పోలింగ్ శాతాలు..

నియోజకవర్గం	కేంద్రాలు	ఓటర్లు	పురుషులు	మహిళలు	పోలైన ఓట్లు	శాతం
ఉంగుటూరు	214	206437	90876	90671	181152	87.75
దెందులూరు	239	224013	95630	97538	192901	86.11
ఏలూరు	213	235345	79724	85393	165132	70.17
పోలవరం	284	253981	106151	112142	218297	85.95
చింతలపూడి	273	273069	110860	112050	222932	81.64
నూజివీడు	286	238981	105054	105105	210161	87.94
కైకలూరు	235	205604	89384	90151	179536	87.32
మొత్తం	174416,37,4306,77,0566,93,04513,70,153 83.68					



దట్టమైన అటవీ ప్రాంతం పోలవరం మండలం చింతపల్లి పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేయడానికి బారులుతీరిన కొండరెడ్లు

ఆదివాసీలు ఓటు చైతన్యం

- పోలింగ్ బూత్‌లకు పోటెత్తిన గిరిజనులు
- ఉదయం నుంచే బారులు తీరిన కొండరెడ్లు
- కొండలు దిగొచ్చి ఓటేశారు..

బుట్టాయగూడెం, మే 16 : ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీల్లో ఓటుపై చైతన్యం పెరగడంతో ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు ఆదివాసీలు పోటెత్తారు. అక్షరాస్యత అంతగాలేని మన్యం బిడ్డల్లో ఓటు చైతన్యం స్పష్టంగా కనిపించింది. అభివృద్ధికి ఆమడదూరంలో ఉండే గిరిజనులు ఈసారి ఓటుపై సంపూర్ణ అవగాహనను పెంచుకోవడమే కాకుండా కొండలు, గుట్టలు, వాగులు, వంకలు, దట్టమైన అటవీ ప్రాంతాలు దాటివచ్చి ఓటుహక్కును వినియోగించుకుని ఆదర్శంగా నిలిచారు. నియోజకవర్గంలో ఎస్టీల ఓట్లే అధికంగా ఉన్నాయి. ఎస్టీల్లో కోయ, కొండరెడ్డి, సుగాలి, ఇతర తెగలవారు ఉన్నారు. ఏజెన్సీలో గిరిజనేతరుల ఓట్లు గణనీయంగానే ఉన్నా పోలవరం నియోజకవర్గం ఎస్టీలకు కేటాయించారు. అధికారుల లెక్కల ప్రకారం పోలవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గంలో 284 పోలింగ్ బూత్‌లు ఉండగా 2,53,981 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 85.95 శాతంతో 2,18,297 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు 1,06,151 మంది, 1,12,142 మంది మహిళలు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. గిరిజన మహిళల్లో చైతన్యం పెరగడంతో మహిళా ఓటర్లు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద అధికంగా కనిపించారు. పోలవరం నియోజకవర్గం ఏడు మండలాల్లో వ్యాపించి ఉండగా ఐదు మండలాలు పూర్తిగా ఏజెన్సీలోనే ఉన్నాయి. వీటిలో కొండరెడ్డి గ్రామాలు ఎక్కువగా అడవుల్లోనే ఉన్నాయి. వీరంతా ఓటు వేయాలంటే మైళ్ళ కొలది కాలినడకన అడవులు, కొండలు, గుట్టలు, వాగులు, వంకలు దాటి రావాలి. కొన్ని కొండరెడ్డి గ్రామాల ప్రజలు గోదావరి దాటి బోటుపైన వచ్చి ఓటు వేయాలి. అయినా పోలింగ్ కేంద్రాలకు వచ్చి కొండరెడ్లు తమకు నచ్చిన పార్టీకి ఓటు వేశారు. పశ్చిమ మన్యంలో అక్షరాస్యత అంతగా లేకపోయినా వారంతా ఓటుపై సంపూర్ణ అవగాహన పెంచుకోవడం ఆశ్చర్యం కలిగించకమానదు. ఇటీవల కాలంలో పిల్లలు విద్యావంతులు కావడంతో తల్లిదండ్రుల్లోను మార్పులు వచ్చాయి. ప్రతి విషయాన్ని తెలుసుకుంటున్నారు. గతంలో మధ్యవర్తులు, దళారులదే పెత్తనం. అటువంటివాటికి స్వస్తి పలికారు. ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా లొంగకుండా నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకు న్నారు. అధికారులు వివిధ రూపాల్లో ఓటుపై ఓటర్లలో అవగాహన కల్పించిన తీరు మంచి ఫలితాలను ఇచ్చింది. ఓటు కోసం చిన్నపిల్లలను సైతం చంకన వేసుకుని మహిళలు కేంద్రాలకు చేరుకుని ఓటేయడం గమనార్హం. అదే ఇతరులైతే కొండలు, వాగులు దాటి వేయడం అంత అవసరమా? అంటూ ఇంటివద్దనే కూర్చునేవారు. కొండరెడ్డి గిరిజనులు మాత్రం అలా చేయలేదు. ఓటే ముఖ్యమనుకున్నారు. కష్టాలను అధిగమించి ఓటు వేశారు. కాకపోతే ఓటింగ్‌లో గిరిజన మహిళలు అధికంగా పాల్గొనడం ఎవరికి ప్లస్, ఎవరికి మైనస్ అనేది తేలాలంటే జూన్ 4 వరకు ఆగాల్సిందే.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

ఎస్పీ మేరీ ప్రశాంతి



సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ మేరీ ప్రశాంతి

ఏలూరు క్రైం, మే 16 : జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం జిల్లాలో చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో ఎస్పీ మేరీ ప్రశాంతి స్వయంగా రంగంలోకి దిగారు. ఏలూరు నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న ప్రాంతా లను గురువారం రాత్రి స్వయంగా పరిశీలించారు. అనంతరం ఏలూరు సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద స్ట్రాంగ్ రూములను పరిశీలించి అక్కడ పోలీసు అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడంచెల భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలన్నారు. కాలేజీ చుట్టు పక్కల ప్రజలు ఎవ్వరు సంచరించకూడదని హెచ్చరించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా తమ విధులను నిర్వర్తించాలన్నారు. ఎస్పీతో పాటు డీఎస్పీ ఈ శ్రీనివాసులు, ఏలూరు త్రీటౌన్ ఇన్‌ఛార్జి సీఐ కె.శ్రీనివాసరావు, టూటౌన్ సీఐ ఎం.ప్రభాకర్, వన్‌టౌన్ సీఐ ఎస్.రాజశేఖర్, పలువురు అధికారులు ఉన్నారు.



గుత్తేదారు నుంచి రాతపూర్వక పత్రం తీసుకుంటున్న అధికారులు

పూజలు సక్రమంగా జరిగేలా చూస్తాం

బాల వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులతో సమావేశమైన అధికారులు

పెంటపాడు, మే 16 : పెంటపాడు బాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో గత నాలుగు నెలలుగా స్వామివారికి దీప,దూప నైవేద్యాలు సక్రమంగా జరగడం లేదంటూ భక్తులు కొంతమంది బుధవారం ఆలయం వద్ద నిరసన చేపట్టడంపై అధికారులు స్పందించారు. గురువారం ఆలయం వద్ద తాడేపల్లిగూడెం దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సుజనకుమార్, ఆలయ ఈవో చీమలకొండ సాయిలు భక్తులతో సమావేశమయ్యారు. స్వామివారికి సంప్రోక్షణ పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. స్వామివారి 9.40 ఎకరాలకు సంబంధించి ఇప్పటివరకు గుత్తేదారులుగా ఉంటున్న విజయలక్ష్మి తన వద్ద ఉన్న పొలాన్ని అధికారులకు ఇచ్చేస్తున్నట్లు రాత పూర్వకంగా తెలిపారు. ఈవో చీమలకొండ సాయి మాట్లాడుతూ ఇద్దరు అర్చకులను ఏర్పాటు చేసి స్వామివారి దీపదూప నైవేద్యాలు ప్రతీరోజు సక్రమంగా జరిగేలా చూస్తామన్నారు. అలాగే మిగిలిన నలుగురు గుత్తేదారుల వద్ద ఆలయానికి చెందిన 9.40 ఎకరాల పొలం ఉందని వారితో కూడా మాట్లాడతామన్నారు.

ఇసుక తవ్వకాలపై సెబ్ అధికారుల తనిఖీ



నివేదిక రాస్తున్న సెబ్ సిబ్బంది, సీఐ శ్రీనివాసరావు

మొగల్తూరు, మే 16: మండలంలోని శేరేపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై నరసాపురం సెబ్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు.శేరేపాలెం పంచాయతీ 6వ వార్డు సభ్యుడు కత్తుల శ్రీనివాస్ ఆన్‌లైన్‌లో స్పందనలో ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. గ్రామంలో అనుమతి లేకుండా జరుగుతున్న ఇసుక తవ్వకాల వల్ల రహదారులు ఛిద్రంగా మారుతున్నాయని ఇసుక ట్రాక్టర్ల సంచారంతో గ్రామంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఫిర్యాదులో పేర్కొనడంతో గురువారం నరసాపురం ఎస్ఈబీ సీఐ బి.శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బందితో గ్రామంలో జరుగుతున్న ఇసుక తవ్వకాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ విషయం ముందుగా తెలియడంతో ట్రాక్టర్‌లు, లారీల ఎగుమతులను ఇసుక మాఫియా ఆపివేసిందని అధికారులు వెళ్ళిన వెంటనే తిరిగి ఇసుక తవ్వకాలు, ఎగుమతులు యధావిధిగా జరిగాయని ఫిర్యాదు దారుడు కత్తుల శ్రీనివాస్ పేర్కొన్నారు.



కొంతేరు యూత్‌క్లబ్ నాటక పరిషత్ నాటిక పోటీల బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న పరిషత్ కార్యవర్గ సభ్యులు

నేటి నుంచి కొంతేరు యూత్ క్లబ్ నాటక పరిషత్ నాటిక పోటీలు

యలమంచిలి, మే 16: మండలంలోని కొంతేరు గ్రామంలో యూత్‌క్లబ్ నాటక పరిషత్ ఆధ్వర్యంలో 42వ అఖిల భారతస్థాయి నాటిక పోటీలను ఈనెల 17, 18, 19 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు అంబటి మురళీకృష్ణ, గంటా ముత్యాలరావు తెలిపారు. కొంతేరు యూత్‌క్లబ్ నాటక పరిషత్ కార్యాలయంలో గురువారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు నాటిక పోటీల బ్రోచర్లను ఆవిష్కరించారు. అనంతరం పరిషత్ అధ్యక్షుడు మురళీకృష్ణ మాట్లాడుతూ నాటిక పోటీలను 42 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 17వ తేదీన శ్రీసాయి ఆర్ట్స్ కొలకలూరు వారి 'కౌసల్యా.. సుప్రజా.. రామా..',సుకృతి క్రియేషన్స్ చిలకలూరిపేట వారి 'మిణుగురు ..వెలుగులు', 18వ తేదీన శ్రీక్రాంతి ఆర్ట్ థియేటర్స్ నెల్లూరు వారి 'ఓ మనిషి కావాలి', శ్రీషిర్డిసాయి కల్చరల్ క్రియేషన్స్ అనకాపల్లి వారి 'మలిసంధ్య', ఆరాధనా ఆర్ట్ అకాడమీ గుంటూరు వారి 'క్షేత్రం', 19వ తేదీన శ్రీయువభేరి థియేటర్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారి 'బూడిద', శ్రీకృష్ణ తెలుగు థియేటర్ ఆర్ట్స్ గుడివాడ వారి 'మళ్లీ కలిసి జీవిద్దాం' నాటికలను ప్రదర్శిస్తారని వివరించారు. అనంతరం బహుమతి ప్రదానోత్సవం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

విజిలెన్స్ తనిఖీల్లో బియ్యం పట్టివేత

భీమడోలు, మే 16 : భీమడోలు మండలం గుండుగొలనులోని ఒక రేషన్ షాపులో లెక్కకు మించి రేషన్ సరుకులు ఉన్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారుల తనిఖీలు నిర్వహించారు. లెక్కకు మించి దుకాణంలో 122 కేజీల బియ్యం, ఏడు ప్యాకెట్ల పంచదార, 17 ప్యాకెట్లు గోధుమపిండి ఉన్నట్లు గుర్తించారు. రేషన్ దుకాణ యజమాని నీలంశెట్టి శివకుమార్‌పై 6-ఎగా కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఎస్ఐ రంజిత్‌కుమార్, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ మాధవరావు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

నరసాపురం రూరల్, మే 16: మండలంలోని వేములదీవి సర్దుగొడప గ్రామంలో గురువారం విద్యుత్ షాక్‌తో గేదే అక్కడిక్కడే మృతి చెందింది. ఒడుగు సత్యానారాయణకు చెందిన గేదె గడ్డి మేస్తూ కరెంట్ పోల్ వద్దకు చేరింది. అక్కడ ఎర్త్ వైర్ లేకపోవడంతో ఒక్కసారిగా కరెంట్ కొట్టడంతో గేదె కుప్పకూలినట్లు బాధితుడు సత్యనారాయణ తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం అందించారు.

ఆగని దోపిడీ

బస్సులు, రైళ్ల రద్దీ



తాడేపల్లిగూడెం రూరల్, మే 16: సార్వత్రిక ఎన్నికల పరిస్థితి ఎలా ఉన్నా ఆ పేరు చెప్పి ట్రావెల్స్ బస్సుల దోపిడీ మాత్రం భరించలేకుండా ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుంచి రైళ్ల రిజర్వేషన్ ఖాళీ లేకుండా పోవడంతో హైద్రాబాద్ నుంచి భారీగా ఓటర్లు తరలి వస్తున్నారని ట్రావెల్స్ బుకింగ్స్ నిలుపుదల చేశారు. దీనికి తోడు వచ్చేవరకూ ఒక రేటు తిరుగు ప్రయాణంలో మరో రేటు ఇష్టమొచ్చిన రీతిలో దోపిడీ చేశారు. సాధారణంగా హైద్రాబాద్‌కు తాడేపల్లిగూడెం నుంచి రూ.600 నుంచి 900 బస్సు వసతులను బట్టి టిక్కెట్ ధర ఉంది. ప్రస్తుతం రద్దీని సాకుగా చూపి ట్రావెల్స్ సాధారణ టికెట్టు ధర రూ.1500 నుంచి రూ.2500 వరకూ దోచేస్తున్నారు. రైళ్లలో వెళదామంటే రద్దీ మామూలుగా లేదు. పికప్ ట్రావెల్స్ అంటే ఇటు నుంచి అటు అటు నుంచి ఇటు వెళ్లే కార్ల ధర రూ.10 వేల పైమాటే. దీంతో ప్రయాణికులు ఆ ధర భరించి ప్రయాణించలేక అక్కడ పనులు మాని ఇక్కడ ఉండలేక తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

దెందులూరు..బిక్కు బిక్కు

ప్రశాంతమైన నియోజకవర్గంలో కక్షలు..కొట్లాటలు

ఐదేళ్లుగా ఎక్కడో చోట వివాదాలు

భయపడిపోతున్న ప్రజలు



ముండూరులో వివాదాన్ని సరిచేస్తున్న పోలీసులు(ఫైల్)

పెదవేగి, మే 16 : ప్రశాంతమైన దెందులూరు నియోజకవర్గంలో ప్రశాం తతకు భంగం కలుగుతోంది. కక్షలు, కార్పణ్యాలు పెరుగుతున్నాయి. దెందు లూరు నియోజకవర్గం ఏర్పడినాటినుంచి ఇప్పటికి 15 సార్లు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఎప్పుడూ కూడా దాడులు, దౌర్జన్యాలు జరిగిన దాఖ లాలు లేవు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్ళ నుంచి నియోజకవర్గంలో ఏదో ఒకచోట ఘర్షణలు,కొట్లాటలు జరగడమనేది నిత్యకృత్యంగా మారాయి. మట్టి మాఫియాను అడ్డుకున్నారనే ఆగ్రహంతో ఐదునెలల కిందట టీడీపీ నాయకులు డాక్టర్ పసుమర్తి మధు, తాతా సత్యనారాయ ణలపై దాడిచేసి, విచక్షణారహితంగా కొట్టారు. వాహనాలను ధ్వంసం చేశారు. వీటికి ఫుల్‌స్టాప్ ఎప్పుడు పడుతుందోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో విష సంస్కృతికి తెరతీశారు. వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడ్డారు. నియోజకవర్గంలో 239 పోలింగ్ స్టేషన్లు ఉండగా చాలాచోట్ల అల్లరిమూకలు ఘర్షణలకు దిగారు. పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉండడంతో వివాదాలను కొంత వరకు అదుపుచేశారు. నియోజకవర్గంలో సోమవరప్పాడు, కొవ్వలి, పెదవేగి, జగన్నాధపురం.. ఇలా కొన్ని గ్రామాల్లో దాడులకు పాల్పడ్డారు. టీడీపీకి ఓటు వేస్తారనే అనుమానంతో నలుగురు వ్యక్తులపై వైసీపీ వర్గీయులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు గాయాల పాలయ్యారు. కొవ్వలిలో వైసీపీ కవ్వింపులను అడ్డుకోవడంతో చెలరేగిన వివాదాన్ని ఆపడానికి వెళ్ళిన గ్రామ ఉపసర్పంచ్ గొరిపర్తి శివకొండలరావుపై విచక్షణా రహితంగా దాడిచేశారు. జగన్నాధపురంలో టీడీపీ అనుకూలంగా ఉన్నాడనే అక్కసుతో దాడిచేసి, దుస్తులు చించి, గాయపర్చారు. పెదవేగిలో పసుపు రంగు చొక్కా వేసుకు తిరుగుతున్నారని, టీడీపీ వర్గీయులపై దాడికి పాల్పడ్డారు. సకాలంలో పోలీసులు రావడంతో గొడప అక్కడితో సద్దుమణిగింది. ముండూరులో కవ్వింపు చర్యలకు దిగిన వైసీపీ వర్గీయులను పోలీసులు అదుపు చేశారు. కొప్పులవారిగూడెంలో కవ్వింపు చర్యలకు దిగి, గొడవకు కారకుడైన గ్రామ సర్పంచ్ కుమారుడు చలపాటి రవిని, టీడీపీ వర్గీయుడు తాళ్ళూరి రాజశేఖర్ అడ్డుకున్న సమయంలో వైద్య శిబిరంలో కత్తెర తగిలి రవి గాయపడ్డాడు. గొడవకు కారణాలను మాత్రం పట్టించుకోకుండా రాజశేఖర్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఏదో సాకుతో గొడవలు సృష్టించడానికి వైసీపీ కవ్వింపు చర్యలకు దిగినా టీడీపీ వర్గీయులు ఒకింత సంయమనం పాటించడంతో ఆయాచోట్ల పోలింగ్ ప్రశాంతంగా సాగింది.

నోటీస్ ఇస్తామని పిలిచి.. హత్యాయత్నం కేసు

పోలీసుల తీరుపై చింతమనేని ఆగ్రహం..

నిందితుడిని వెంట తీసుకెళ్లడంతో కేసు నమోదు



పెదవేగి పోలీసు స్టేషన్‌కు వచ్చిన చింతమనేని

ఎన్నికల రోజు జరిగిన ఘటనలో కేసు నమోదు చేశామని, 41 నోటీసు తీసుకోవడానికి రమ్మని చెప్పిన పోలీసులు.. తీరా స్టేషన్‌కు వెళ్లాక హత్యాయత్నం కేసు నమోదైందని అరెస్టు చేస్తామని చెప్పడంతో ఈ విషయాన్ని దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లాడు. చింతమనేని స్టేషన్‌కు చేరుకుని పోలీసుల తీరును ఖండిస్తూ తన వెంట ఆ వక్తిని తీసుకెళ్లడంతో పోలీసులు చింతమనేనిపై కేసు నమోదు చేశారు. పెదవేగి మండలం కొప్పులవారి గూడెంలో ఎన్నికల రోజు సోమవారం వైసీపీకి చెందిన చలపాటి రవికి టీడీపీకి చెందిన తాళ్ళూరి రాజశేఖర్‌కి ఘర్షణ జరిగింది. ఆ సమయంలో రవి మెడపై కత్తెరగాటు పడింది. దీనిపై పెదవేగి పోలీస్‌స్టేషన్‌లో రాజ శేఖర్‌పై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో 41 నోటీస్ ఇస్తాం.. స్టేషన్‌కు రావాలని స్టేషన్ నుంచి ఫోన్ రావడంతో రాజశేఖర్ గురువారం ఉదయం పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళాడు. అక్కడికి వెళ్లిన తర్వాత నీపై హత్యాయత్నం కేసు నమోదు చేశాం..అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తామని పోలీసులు చెప్పారు. ఫోన్‌లో ఈ విషయం చింతమనేనికి చెప్పడంతో మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన చింతమనేని.. 41 నోటీస్ ఇస్తామని చెప్పి అరెస్టు చేస్తామని చెప్తున్నారేమిటని పోలీసులను ప్రశ్నిం చారు. బాధితుడిపై హత్యాయత్నానికి పాల్పడినందున అతనిని అరెస్టు చేయాల్సి ఉందని పోలీసులు చెప్పారు. దీనిపై ఆగ్రహించిన చింతమనేని మాట్లాడుతూ ఎన్నికలరోజు వైసీపీ శ్రేణులు, టీడీపీ శ్రేణులపై కర్రలు, కత్తులతో దాడులు చేసి, దారుణంగా గాయపర్చినా, హత్య చేయాలని ప్రయత్నించినా చర్యలు తీసుకోని పోలీసులు ఇప్పుడు వైసీపీ నాయకులకు వత్తాసు పలుకుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టం అందరికీ ఒకేలా అమలు చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. వైసీపీ నాయకుల మెప్పుకోసం పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, ఇది సరైన విధానం కాదని ప్రభాకర్ పేర్కొంటూ తనతో పాటు రాజశేఖర్‌ను తీసుకెళ్లిపోయారు.


చింతమనేనిపై కేసు నమోదు

పోలీస్ విధులను ఆటంకపర్చి పోలీస్‌స్టేషన్‌లో నిందితుడిగా ఉన్న తాళ్ళూరి రాజశేఖర్‌ను తీసుకెళ్ళిన ప్రభాకర్‌పై కేసు నమోదు చేశామని నూజివీడు డీఎస్పీ లక్ష్మయ్య తెలిపారు. గురువారం సాయంత్రం పెదవేగి పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఆయన మధ్యాహ్నం జరిగిన ఘటన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో ఉన్న నిందితుడిని సీఐ, ఎస్ఐ అడ్డుపడినా వదలకుండా బలవంతంగా తీసుకెళ్ళడం నేరమని, దీనిపై ఆయనపై కేసు నమోదు చేశామన్నారు.

బ్రహ్మోత్సవ వైభవం

చిన్న తిరుమలేశుని క్షేత్రంలో ఏర్పాట్లు

రేపటి నుంచి శ్రీవారి తిరుకల్యాణ మహోత్సవాలు



ద్వారకాతిరుమల, మే 16: శేషాచలంపై స్వయంవ్యక్తునిగా కొలువుదీరిన చిన్నతిరుమలేశునికి ఏడు కొండలపై జరిగే వేడుక.. భక్తజనకోటి కనులారా వీక్షించి తరించే సంబరం...వైశాఖమాస దివ్య బ్రహ్మోత్సవాలు. ఈ ఉత్సవాలు శ్రీవారి క్షేత్రంలో శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో ఒకటైన ద్వారకాతిరుమల క్షేత్రాన్ని నిత్యం వేలాదిమంది భక్తులు స్వామిని దర్శిస్తుంటారు. వైఖానస ఆగమాన్ని అనుసరించి పాంచాహ్నిక దీక్షతో ప్రతి ఏటా రెండుసార్లు బ్రహ్మోత్సవాలను జరపడం ఇక్కడ సంప్రదాయబద్ధమైంది. ఈనెల 18 నుంచి 25 వరకూ జరగనున్న వైశాఖ మాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామి, అమ్మ వార్లను పెండ్లికుమారుడు, పెండ్లి కుమార్తెలుగా చేస్తారు.19న ధ్వజారోహణ, 21న సాయంత్రం 5గంటలకు ఎదుర్కోలు ఉత్సవం, 22న రాత్రి 8-30 గంటలకు శ్రీవారి కల్యాణం నిర్వహించనున్నారు. 23న రాత్రి 7 గంటలకు రథోత్సవం ఉంటాయి. బహ్మోత్సవాలను పురస్కరించుకుని ఈనెల 18 నుంచి 25 వరకూ శ్రీవారికి జరిగే నిత్యార్జిత కల్యాణాలు, సేవలు రద్దు చేస్తున్నట్లు ఆలయ ఈవో వేండ్ర త్రినాథరావు తెలిపారు. 26 నుంచి అన్నిసేవలు యధావిధిగా పునరుద్ధరిస్తామని భక్తులు గమనించాలని కోరారు.

వాహన సేవలిలా ..

బ్రహ్మోత్సవ సమయంలో స్వామి, అమ్మవార్లకు నిత్యం జరిగే వాహన సేవల నిమిత్తం వాహనశాల నుంచి వివిధ రకాల వాహనాలను బయటకు తెచ్చి సిబ్బంది శుభ్రం చేస్తున్నారు. రోజుకో వాహనంలో అమ్మవార్లతో కలసి శ్రీవారు వివిధ అలంకారాల్లో అట్టహాసంగా ఊరేగుతారు. 18న రాత్రి 7 గంటలకు గజవాహనంపై , 19న రాత్రి 9 గంటలకు హంసవాహనంపై, 20న ఉదయం 7 గంటలకు సూర్యప్రభ, రాత్రి 7గంటలకు చంద్రప్రభ వాహ నాలపై తిరువీధిసేవలు ఉంటాయి. 21న ఉదయం 7 గంటలకు హనుమంత వాహనంపై, రాత్రి 8-30 గంటలకు వెండి శేషవాహనాలపై ఊరేగుతారు. 22న రాత్రి శ్రీవారి కల్యాణం అనంతరం వెండి గరుడ వాహ నంపై తిరు వీధిసేవ ఉంటుంది.24న రాత్రి అశ్వవాహనంపైన గ్రామోత్సవం జరుగుతుందని ఈవో వివరించారు.



వాహనాలను సిద్ధం చేస్తున్న సిబ్బంది

డేంజర్@హైవే

హనుమాన్ జంక్షన్ టు గుండుగొలను

గాలిలో కలిసిపోతున్న ప్రాణాలు

రోడ్డుపై ఎత్తు పల్లాలతోనే పొంచి ఉన్న ప్రమాదం

15 రోజుల్లో పది మంది మృత్యువాత

ఏలూరు క్రైం, మే 16 : పదహారవ నెంబర్ జాతీయ రహదారిపై డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. రోడ్డు ప్రమాదాలతో పలువురు మృత్యువాత పడుతున్నారు. హనుమాన్ జంక్షన్, గుండుగొలను జంక్షన్ మధ్యలోనే ఈ ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉన్నాయి. గతంలో కలపర్రు టోల్‌గేటు ప్రాంతం, అమ్మపాలెం క్రాస్ రోడ్డు, వంగూరు బ్రిడ్జి, రత్నాస్ హోటల్, ఆశ్రం ఆసుపత్రి, కొమిరేపల్లి అడ్డరోడ్డు, సత్యనారాయణపురం వంటి ప్రాంతాల్లో అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరిగేవి. ఈ ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించారు. 500 మీటర్ల నుంచే యాక్సిడెంట్ సూచిక బోర్డులను వంద మీటర్లకు ఒకటి చొప్పున ఏర్పాటు చేశారు. అయితే రహదారి విస్తరణ తరువాత ఎక్కడా ఇలాంటి హెచ్చరికలు లేనే లేవు. బ్రిడ్జిలు కట్టిన వద్ద ఎత్తుపల్లాలు రావడంతో వాహనాలు అత్యధిక వేగంగా వెళ్ళి అకస్మాత్తుగా ఆ ఎత్తుపల్లాల వాహనాలు అదుపుతప్పి పక్కనే ఉన్న డివైడర్‌లను ఢీ కొట్టడమో, పల్టీలు కొట్టడమో జరుగుతున్నాయి. 15 రోజుల వ్యవధిలోనే ఈ ప్రాంతంలో పది మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.

భయపెడుతున్న ప్రమాదాలు

ఉంగుటూరు మండలానికి చెందిన ఒక కుటుంబం విజయవాడలోని కనకదుర్గమ్మవారి దర్శనానికి మోటారు సైకిల్‌పై వెళ్ళి తిరిగి వస్తుండగా కలపర్రు టోల్‌గేటు వద్ద ఎత్తుపల్లాలకు మోటారు సైకిల్ అదుపుతప్పి పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తండ్రి, కుమారుడు, కుమార్తె మరణించగా తల్లి తీవ్ర గాయాలతో ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందింది. ఏలూరునకు చెందిన ఓ కుటుంబం మోటారు సైకిల్‌పై విజయవాడ కనకదుర్గమ్మగుడికి వెళ్ళి తిరిగి వస్తుండగా జంక్షన్ సమీపంలోని కొద్దిపాటి గతుకులు రావడంతో మోటారు సైకిల్ ఒకేసారి కుదుపు వచ్చింది. ట్యాంక్‌పై కూర్చున్న ఏడాదిన్నర కుమార్తె కింద పడి మృత్యువాత పడగా, తల్లి, దండ్రి, కుమారుడు తీవ్ర గాయాలపాలయ్యారు. గురువారం అనకాపల్లి జిల్లాకు చెందిన పది మంది విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం చేసుకుని కారులో స్వగ్రామానికి వెళ్తుండగా ఆశ్రం ఆసుపత్రి వద్ద రోడ్డు కారు ఎగిరి కిందపడి టైరు పంక్చర్ అవడంతో అదుపుతప్పి కరెంటు స్థంభాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో పదిమంది తీవ్ర గాయాల పాలయ్యారు.


ప్రమాద ప్రాంతాలను గుర్తించాలి

జాతీయ రహదారిపై రేడియంతో కూడిన డివైడర్‌లు ఉండాల్సి ఉండగా కేవలం మామూలు నలుపు తెలుపు రంగులతోనే ఉన్నాయి. సర్వీసు రోడ్డుల్లోనూ, జాతీయ రహదారిపైన అక్కడక్కడ కనిపించని ఎత్తుపల్లాలు ఉండడంతో అకస్మాత్తుగా వేగంగా వెళ్ళే వాహనం ఆ పల్లంలో చక్రంపడి పైకి ఎక్కే సమయంలో ఒకేసారి పైకిలేచి అదుపుతప్పి ప్రమాదాలకు గురవు తున్నాయి. హనుమాన్‌జంక్షన్ నుంచి గుండుగొలను జంక్షన్‌కు వెళ్ళే వరకూ ఇలాంటి ప్రమాదకర స్పాట్‌లు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా బ్రిడ్జిలు, చిన్నచిన్న కల్వర్టుల వద్ద స్పష్టంగా కనిపిస్తున్నాయి.కొన్ని ప్రాంతాల్లో రోడ్డు కుంగిపోవడంతో ఆ ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఎక్కడెక్కడ బ్లాక్ స్పాట్స్ ఉన్నాయో వాటిని సరిదిద్ది ప్రమదాలు నివారిం చడానికి బ్రిడ్జిలను కూడా ఏర్పాటు చేశారు. ఇలాంటి బ్రిడ్జే ఆశ్రం ఆసుపత్రి వద్ద నిర్మించి ఎన్నో ప్రాణాలు కాపాడారు. అమ్మపాలెం క్రాస్ రోడ్డు వద్ద సర్వీసు రోడ్డులు ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు పూర్తిగా నిర్మూలించ గలిగారు. ఉన్నతాధికారులు తక్షణం ప్రమాదాల నివారణ కోసం చర్యలు చేపట్టాల్సి ఉంది. ఎక్కడెక్కడ హెచ్చరిక బోర్డులు అవసరమో, రేడియం పెయింట్స్ అవసరమో గుర్తించి చర్యలు తీసుకోవాలి.

రెండు మోటారు సైకిళ్లు ఢీ..ఇద్దరి మృతి



పడిపోయిన బైక్



ప్రమాదంలో మృతి చెందిన నాగూర్‌బీ

భీమడోలు,మే 16 :దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదంలో తల్లి మరణించగా, కుమారుడు, కుమార్తె తీవ్ర గాయాలకు గుర య్యారు. ఇదేప్రమాదంలో రైల్వే ఉద్యోగి కూడా మృత్యువాత పడ్డారు. భీమడోలు మండలం సూరప్పగూడెం బ్రిడ్జి సమీపంలో గురువారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగిగింది. మంగళగిరికి చెందిన పఠాన్ నాగూర్‌బీ (48) ఆమె కుమారుడు తారక్‌బాబా (23), కుమార్తె నందిని (19)లు కలిసి ద్వారకా తిరుమల దైవదర్శనానికి వెళ్ళారు. తిరిగి సాయంత్రం మోటారు సైకిల్‌పై వస్తున్నారు. పలాసనకు చెందిన బద్రి లోకేష్ (28) భీమడోలు రైల్వే ట్రాక్ యూనిట్-5లో ట్రాక్‌మెన్‌గా పని చేస్తున్నాడు. ఇతను కూడా మోటారు సైకిల్‌పై వెళ్తున్నాడు. ఈరెండు మోటారు సైకిళ్ళు ఒకే దిశలో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బద్రి లోకేష్ అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలకు గురైన నాగూర్‌బీ, తారక్ బాబా, నందినలను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి అత్యవసర వైద్యులు పరీక్షించి అప్పటికే నాగూర్‌బీ మరణించిందని ధృవీకరించారు. తారక్ బాబా, నందినిలు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో భీమడోలు పోలీసులు ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేశారు. బద్రి లోకేష్, పఠాన్ నాగూర్‌బి మృత దేహాలకు పోస్టు మార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.

లారీ ఢీకొని మహిళ మృతి

పెనుగొండ, మే 16: పెనుగొండ మండలం వడలి శివారు సిద్ధాంతం రోడ్డులో లారీ ఢీకొట్టడంతో మహిళ మృతి చెందినట్టు ఎస్ఐ షేక్ సుభాని తెలి పారు. వీరవాసరం మండలం కొణితివాడకు చెందిన యరకరాజు, దుర్గా భవాని (39) గురువారం ఉదయం కొణితివాడ నుంచి సిద్ధాంతం రోడ్డు మీదుగా బైక్‌పై కోనసీమ జిల్లా పేరవరం వెళుతుండగా వడలి శివారులో ఎదురుగా వస్తున్న హెచ్‌పీ గ్యాస్ లారీ ఢీకొట్టడంతో దుర్గ భవాని తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కుమార్తె అయిన మధురిమకు బలమైన గాయం కావడంతో మెరుగైన వైద్యం నిమిత్తం ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ ప్రదేశంలో మట్టి ట్రాక్టర్‌లు విచ్చలవిడిగా తిరగడంతో రోడ్డుమీద మట్టి పెరిగిపోయిందని దానికి తోడు వర్షం కారణంగా రోడ్డు తడిగా ఉండటంతో ఒక్క సారిగా అదుపు తప్పి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుందని పలువురు వాపోతున్నారు.

గోతిలో పడి బాలుడి మృతి

ఎస్ఐ ఇంట విషాదం



చింతలపూడి, మే 16: ఇంటివెనుక ఉన్న గోతిలో పడి నాలుగు సంవత్సరాల బాలుడు మృతిచెందిన సంఘటన ఎస్సై ఇంట విషాదం అలుముకుంది. చింతలపూడి మండలం నామవరం గ్రామానికి చెందిన గుగ్గులోతు చంటి అమలాపురంలో ఎస్ఐగా పనిచేస్తున్నాడు. సెలవులు కావడంతో తల్లి తన ఇద్దరి పిల్లలను తీసుకుని పుట్టింటికి నామవరం వచ్చింది. ఉదయం నుంచి ఆడుకుంటున్న బాలుడు మధ్యాహ్నం వేళ కనిపించకపోవడంతో కంగారు పడ్డారు. గంటసేపు వెతకినా కనిపించక పోవడంతో ఇంటివెనుక ఉన్న గోతిలో గాలించగా అందులో పడి మృతి చెందినట్లు తెలుసుకున్నారు. అంతకు ముందే బాలుడి అమ్మమ్మ ఇంట్లో చెత్తను గోతిలో పడేయటానికి వెళ్ళింది. బాలుడు కూడా వెనుకే వెళ్ళాడు. తిరిగి ఆమె ఇంట్లోకి వచ్చేసింది. బాలుడు వచ్చిన సంగతి గమనించక పోవడంతో ఈ దుర్ఘటన జరిగింది. అయితే గోతిలో ఇటీవల పడిన వర్షానికి కొద్దిగా నీరు చేరడం వల్ల బాలుడు అందులో ఉన్నట్లు గమనించపోయారు. గోతిలో వెతికినప్పుడు అప్పటికే మృతిచెంది ఉన్నాడు. ఎస్సై చంటి కూడా అదే గ్రామానికి చెందిన వ్యక్తి.. ఈ సంఘటన ఆ కుటుంబంతో పాటు గ్రామాన్ని విషాదంలో నింపింది.

క్రైం వార్తలు



డివైడర్‌ను ఢీకొట్టిన కారు

పది మందికి తీవ్ర గాయాలు

ఏలూరు క్రైం,మే 16 : దైవ దర్శనానికి వెళ్ళి తిరిగి వస్తుండగా ఏలూరు సమీపంలో టైర్ పంక్చర్ అయి కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో తొమ్మిది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. అనకాపల్లి జిల్లా రాయకవచం మండలం దొండపూడి గ్రామానికి చెందిన గంజి చిరంజీవి, అతని భార్య వెంటకలక్ష్మి, వారి కుమార్తె భాగ్యలక్ష్మి, బంధువులు కొప్పాక ఆదిలక్ష్మి, చలపారెడ్డి వరలక్ష్మి, చెలపారెడ్డి రూప, నర్సీపట్టణానికి చెందిన చలపారెడ్డి శ్రీను, చలపారెడ్డి రావునాయుడు, శ్రీను కుమారుడు (4), చలపారెడ్డి గోపీలు కలిసి విజయవాడలోని కనకదుర్గ అమ్మవారి దైవదర్శనానికి వెళ్లారు. గురువారం దైవదర్శనం అనంతరం తిరుగు ప్రయాణమయ్యారు. ఏలూరు సమీపంలోని ఆశ్రం ఆసుపత్రి బ్రిడ్జిపై నుంచి వెళ్తుండగా అకస్మాత్తుగా కారు టైరు పేలడంతో అదుపుతప్పి సర్వీసు రోడ్డులోకి వెళ్ళి అక్కడ డివైడర్‌పై ఉన్న విద్యుత్ స్థంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వీరంతా తీవ్ర గాయాల పాలయ్యారు. వారిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. మెరుగైన చికిత్స కోసం విశాఖపట్టణం, నర్సీపట్టణాలకు బంధువులు తీసుకు వెళ్లారు. ఏలూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



చికిత్స పొందుతున్న క్షతగాత్రులు





ప్రమాద స్థలంలో..

రైలు ఢీకొని ఒకరి మృతి

ఏలూరు క్రైం, మే 16 : ఏలూరు రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలోని హనుమాన్ జంక్షన్ వద్ద వేలేరు రైల్వే గేటు సమీపంలో రైలు పట్టాలపై ఒక వ్యక్తి మృత దేహం ఉన్నట్లు ఏలూరు రైల్వే ఎస్ఐ నరసింహారావుకు సమాచారం అందింది. దీంతో తన సిబ్బందితో వెళ్ళి పరిశీలించారు. ఏలూరులోని వెంకటాపురం పంచాయతీ హనుమాన్ నగర్‌కు చెందిన పోలేటి రాధాకృష్ణ (46)గా గుర్తించారు. అతను రైలు పట్టాలు దాటుతూ మృతి చెందాడా, రైలు నుంచి జారిపడ్డాడా అనే విషయమై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

19న జిల్లా రచయితల సంఘం వార్షికోత్సవం

ఏలూరు కల్చరల్, మే 16: వివిధ రంగాల్లో ఏలూరు ఔనత్యాన్ని కాపాడిన ప్రతిభావంతులను స్మరించుకుంటూ ఈ నెల 19న వైఎంహెచ్ఏ ప్రాంగణంలో జిల్లా రచయితల సంఘం నాలుగో వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు, సంఘ కార్యదర్శి నాగాస్త్ర, కోశాధికారి లంకా వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నలుగురు ప్రతిభావంతులకు పురస్కార ప్రదానం జరుగుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తొలి చరిత్ర కారుడు ఏలూరుకు చెందిన కావలి బుర్రయ్యను స్మరించుకుంటూ ఆయన పేరుమీద వీకేఎస్ఆర్ అయ్యంగారికి, బండ కనకలింగేశ్వరరావుకు, చల్లపల్లి సీతాదేవి తదితరులకు పురస్కారాలు ప్రదానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె.వెంకటరమణమూర్తి, సాహితీవేత్త జి.సాంబశివరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

క్రీడాకారుల ఎంపిక



ఏలూరు స్పోర్ట్స్ మే 16: విజయవాడ మేరీస్ స్టెల్లా కళాశాలలో ఈ నెల 21 నుంచి 24 వరకు రాష్ట్ర స్థాయి ఏడో ఇంటర్ డిస్ట్రిక్ యూత్ బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా బాలికల జట్టును ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షుడు కె.కృష్ణారెడ్డి, కార్యదర్శి జి.శ్రీను తెలిపారు. స్థానిక కస్తూరిబా మున్సిపల్ గరల్స్ హైస్కూల్లో ఎంపికలు జరిగాయన్నారు. ఎ.రిత్విక, పి.జయశ్రీ, జి.పూజిత, పి.నందిని, ఎస్.రేణుక, ఎస్.సాయిభవాని, డి.అమృత, దేవిశ్రీ, జి.సరిత, కె.పూజిత, జి.ఏసమ్మ, ఎ.రియా, స్టాండ్‌బైగా టి.లహరి, ఎంవీడీ భార్గవి, టి.పూజితలను ఎంపిక చేసినట్లు ట్రెజరర్ మురళీకృష్ణ తెలిపారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అభినందించిన ఎస్ఐ



భీమడోలు, మే 16 : మండలంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా పోలీసు శాఖ అధికారులతో పాటు ఎన్నికల విధులు నిర్వర్తించిన శ్రీవేంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులను భీమడోలు సీఐ రవికుమార్ అభినందించారు. ఎన్నికల విధుల్లో సేవలు అందించిన విద్యార్థులకు ఎలక్షన్ కోడ్ పూర్తి అయిన తరువాత ప్రశంసాపత్రాలు అందజేస్తామని సూచించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం బకాయిలు చెల్లించండి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

ఏలూరు టూ టౌన్, మే 16: రబీ ధాన్యం బకాయి సొమ్ములు రైతులకు చెల్లించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అన్నే భవన్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ ధాన్యం బకాయి సొమ్ములు చెల్లించకపోవడం వలన అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పంట సాగుకు చేసిన అప్పులు తీర్చలేక రైతులు అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. రుతుపవనాలు ముందే వస్తాయన్న ప్రకటనల నేపథ్యంలో ఖరీఫ్ సాగుకు సన్నద్ధం కావల్సిన అవసరం ఉందన్నారు. వెంటనే సొమ్ములు రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ చేయాలన్నారు. జిల్లాలో 80 వేల ఎకరాలు రబీలో పంట సాగు చేయగా 3.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరుగుతుందని అంచనా వేశారన్నారు. కానీ అధికారులు 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రకటించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. గోనె సంచులు సరిపడ అందించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ పోతురాజు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ముప్పు

- ఆసంపూర్తిగా 'నెక్లెస్ బండ్' రక్షణ పనులు
- వర్షాకాలంలో ముంపు భయం
- ఆందోళనలో పోలవరం వాసులు
- ఈ వేసవిలో త్వరితగతిన పూర్తి చేయాలని వినతి

గోదావరి వరదల నుంచి రక్షణగా ఉన్న నెక్లెస్ బండ్ పనులు పూర్తి స్థాయిలో చేపట్టకపోవడంతో రానున్న రోజుల్లో గోదావరి వరదల నుంచి పోలవరం గ్రామానికి భారీ ప్రమాదం పొంచి ఉంది. వర్షాకాలం వస్తుందంటే పోలవరం గ్రామస్తులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ క్షణమొక యుగంలా గడుపుతున్నారు. ఇప్పటికే నెక్లెస్ బండ్ నిర్మాణానికి కోట్లాది రూపాయల వెచ్చించిన అధికారులు... ఆ నిధులకు తగినని పనులు క్షేత్రస్థాయిలో చూపించకపోవడంతో నిధులు స్వాహా చేసి పనులు గాలికి వదిలేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పోలవరం, మే 16 : గోదావరి వరదల నుంచి రక్షణగా వేసిన నెక్లెస్ బండ్ పోలవరం ప్రజలకు తీరని సమస్యగా మారింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానంతరం గోదావరి నది తీరంలో సుమారు 150 ఎకరాల మేర ఇసుక తిన్నెలు కొట్టుకుపోయి లంక గట్లు పూర్తిస్థాయిలో కోతకు గురయ్యాయి. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నిర్మించిన స్పిల్‌వే నుంచి విడుదలవుతున్న వరద నీరు నేరుగా పురుషోత్తపట్నం రేవుని తాకి అదే వేగంతో పోలవరం ఏటిగట్లను, నెక్లెస్ బండ్‌ను తాకుతూ ప్రవహిస్తూ ఉండడం వలన నెక్లెస్ బండ్ కోసం వేసిన నల్లబంకమన్ను అండలుగా విరిగిపడి ప్రమాదస్థాయిలో కోతకు గురవుతుంది. ఆరేళ్ల క్రితం వచ్చిన వరదలకు గట్లు ప్రమాదకర స్థాయిలో కోతకు గురవ్వడంతో అధికారులు యుద్ధప్రాతిపదికన పోలవరం ప్రాజెక్టు నుంచి రాళ్లు తెచ్చి పాతపోలవరం బోటు పాయింట్ నుంచి ఆంజనేయస్వామి ఆలయం ర్యాంపు వరకూ తాత్కాలిక రక్షణ చర్యలు చేశారు. ఆంజనేయస్వామి ఆలయం నుంచి యడ్లగూడెం వరకూ ఎలాంటి రక్షణ చర్యలు చేయలేదు. యడ్లగూడెం వద్ద, కమ్మరగూడెం కల్వర్టు వద్ద ఏటా వరదలకు గోదావరి జలాలు నెక్లెస్ బండ్ నుంచి గ్రామంలోకి ప్రవేశించడం.. అధికారులు తాత్కాలిక చర్యలు చేయడం పరిపాటిగా మారింది. తర్వాత ఐదేళ్లలో ప్రతి సీజనుకి మళ్లీ అదే పరిస్థితి తలెత్తడంతో అధికారులు గతేడాది వరకూ నెక్లెస్ బండ్‌కి కొంతమేర రాళ్లు వేసి తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారే గానీ శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టలేదు. మూడున్నర కిలోమీటర్ల మేర నెక్లెస్ బండ్‌కి రక్షణ చర్యలు చేయవలసి ఉండగా కేవలం ఒకటిన్నర కిలోమీటర్ల మేర మాత్రమే పనులు అంతంత మాత్రంగా చేసి వదిలేశారు. ఇప్పటి వరకూ నెక్లెస్ బండ్ నిర్మాణం కోసం విడతల వారీగా సుమారు రూ.14 కోట్లు ఖర్చు చేసిన అధికారులు పనులు మాత్రం పూర్తి చేయలేదు. దీంతో నిధులు పక్కదారి పట్టించారా అనే సందేహాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు.



నూతనగూడెం వద్ద కోతకు గురైన నెక్లెస్ బండ్



పట్టిసీమ వద్ద తవ్వి వదిలేసిన ఏటిగట్టు

రివిట్‌మెంట్ పనులు గాలికొదిలేశారు

నెక్లెస్ బండ్ నిర్మాణం కోసం తొలుత రూ.కోటి యాభై లక్షలతో లంక భూములను కొనుగోలు చేశారు. రూ.మూడు కోట్లతో పోలవరం ప్రాజెక్టు నుంచి తరలించిన నల్లబంకమన్నుతో నెక్లెస్ బండ్ నిర్మించి రాళ్లతో రివిట్‌మెంట్ పనులు చేయవలసి ఉండగా గాలికొదిలేశారు. ఆ తర్వాత వరుసగా ఐదేళ్లలో వచ్చిన వరదలకు గట్లు కొట్టుకుపోతుండడంతో జలవనరుల శాఖ ఆధ్వర్యంలో నెక్లెస్ బండ్‌కి ప్రాజెక్టు నుంచి తరలించిన రాళ్లతో ఏపీ టూరిజం బోట్ పాయింట్ నుంచి సీడబ్ల్యుసీ కార్యాలయం వరకూ రూ.మూడు కోట్లతో కొంతమేర గట్టు వేసి వదిలేశారు. ఆ తర్వాత వచ్చిన వరదలకు ఆంజనేయస్వామి ఆలయం వరకూ ప్రమాదకర స్థితిలో గట్లు కోతకు గురి కావడంతో మళ్లీ అక్కడి వరకూ రాళ్ల గట్టు వేసి అసంపూర్ణంగా వదిలేశారు. వేసిన గట్టు కూడా మట్టి గట్టుకి సమాంతరంగా గాక 10 అడుగుల దిగువ వరకూ వేసి వదిలేశారు. ఇలా విడతల వారీగా నెక్లెస్ బండ్ నిర్మాణానికి రూ.14 కోట్లు ఖర్చు చేశారు.

గ్రామస్తుల డిమాండ్ ఏమిటంటే...

- నెక్లెస్ బండ్ నిర్మాణానికి నిధులు ఎంత ఖర్చు చేశారు? ఎవరు చేశారు? విచారణ చేయాలి.
- నెక్లెస్ బండ్ పొడవునా పూర్తిస్థాయి రక్షణ చర్యలు చేపట్టాలి.
- నెక్లెస్ బండ్‌కి గ్రామం పొడవునా మేజర్ డ్రైనేజీ నిర్మించాలి.
- ఈ పనులు ఈ సీజన్‌లోనే త్వరిత గతిన పూర్తి చేయాలి.
- పట్టిసీమ ఉత్సవాల కోసం ఏటిగట్టు తవ్విన అధికారులు దానిని తిరిగి పూడ్చాలి.

నివేదికలు పంపాం

నెక్లెస్ బండ్‌కి అవసరమైన వరకూ మాత్రమే రక్షణ చర్యలు చేపట్టడం. పూర్తిస్థాయి చర్యల కోసం నివేదికలు పంపాం. నిధులు మంజూరైన పనులు చేపడతాం.

- వై.కాశీ విశ్వేశ్వరరావు,
అఖండ గోదావరి రివర్ బండ్ ఈఈ

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఏలూరు రూరల్, మే 16: ప్రజలంతా పరిసరాల పరిశుభ్రత ఆచరించటం ద్వారా డెంగీ రహిత సమాజం స్థాపించటం పెద్ద కష్టమేమి కాదని, ఏలూరు జిల్లా హెల్త్, వెల్‌నెస్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ పూర్ణచంద్రరావు అన్నారు. జాతీయ డెంగీ డే కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహిచారు. డెంగీ జ్వరకారక దోమ మంచినీటి నిల్వ ప్రాంతాల్లో పెరుగుతుందని ప్రజలంతా వారానికి ఒకసారి ఫ్రై డే, డ్రై డే ఆచరించాలని సూచించారు. తీవ్రమైన జ్వరం, కండరాల నొప్పులు, కనుగుడ్డులోని నొప్పులతో బాధపడుతుంటే డెంగీ జ్వరం కావచ్చని, అశ్రద్ధ చేయకుండా దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వేళాలన్నారు. అడ్మినిస్ట్రేటివ్ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ సిబ్బంది అంకిత భావంతో పనిచేసి డెంగీ నిర్మూలనలో కీలక భాగస్వామి కావాలని సూచించారు. డీపీహెచ్ ఎన్ఓ జ్యోతి, హెల్త్ ఎడ్యుకేటర్ విజయ్, ఎంపీహెచ్ఈఓ రవికుమార్, శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్ నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భీమడోలులో డెంగీ డే

భీమడోలు : జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా గుండుగొలనులోని వైద్య కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. డెంగీ నివారణకు ఇంటి పరిసరాలను, చుట్టు పక్కల నీటి నిల్వలను తొలగించాలని, దీని పట్ల సామా జిక చైతన్యం పెంపొందించుకోవాలని వైద్యులు జాహ్నవి సూచించారు. అనంతరం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



గుండుగొలనులో డెంగీ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

'డెంగీ'పై అవగాహన ఉండాలి

పెదపాడు : ప్రతి ఒక్కరూ డెంగీపై అవగాహనను కలిగి ఉండాలని పెదపాడు మండలం వట్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి కె.భారతి తెలిపారు. జాతీయ డెంగీ డే సందర్భంగా వట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగీ వ్యాధి లక్షణాలు, ఏవిధంగా సంక్రమిస్తుంది, వైద్యసేవలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గోతులతో అవస్థలు



ఉంగుటూరు, మే 16 : కైకరం వంతెన వద్ద పెద్ద పెద్ద గోతులు పడడంతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. శివారు గ్రామాలైన వెంకట కృష్ణాపురం, రామన్నగూడెం, లంక మాలపల్లి గ్రామాలకు నిత్యం చేపల పట్టుబడి నిమిత్తం వచ్చే పోయే వాహనాలతో ఈ వంతెన అంచులు దెబ్బతిన్నాయి. ఇక్కడ తక్షణ మరమ్మత్తులు చేయకపోతే పెద్ద ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

పాల ఉత్పత్తిదారుల

ఆర్థికాభివృద్ధికి కృషి

- కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ ఆంజనేయులు

ముదినేపల్లి రూరల్, మే 16: పాల ఉత్పత్తిదారుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ శ్రీచలసాని ఆంజనేయులు అన్నారు. గురువారం చిగురుకోట సంఘానిన సందర్శించి పాల ఉత్పత్తిదారుల సమస్యలు అడిగి తెలుసుకుని పాల ఉత్పత్తిదారులకు మేలైన యాజమాన్య పద్ధతులు, మెరుగైన పశుపోషణకు సంబంధించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తి దారుల సంక్షేమానికి కృష్ణామిల్క్ యూనియన్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతి నాలుగు మాసాలకు పది శాతం చొప్పున ధర వ్యత్యాసం (బోనస్) పంపిణీ చేస్తున్నామని, క్షీర బంధు, కల్యాణమస్తు, ప్రతిభ వంటి పథకాలతో పాటు పశువులకు ఉచితంగా పశువైద్యశిబిరాలు అందిస్తున్నాయని, సబ్సిడీపై 20శాతం ప్రొటీన్ గల పశుదాణా పశువులకు మేలుజాతి కృత్రిమ గర్భోత్పత్తి సేవలు అందిస్తున్నామన్నారు. గుడ్లవల్లేరు పాల శీతలీకేంద్రం మేనేజరు తోట సత్యనారాయణ, సంఘం అధ్యక్షుడు బొబ్బా వెంకటరత్నం, సూపర్‌వైజర్ గోపిరాజు, సెమెన్ వర్కర్ నాగేశ్వరరావు, కార్యదర్శులు మురళీబాబు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

నివాళి

భీమడోలు, మే 16 : కురేళ్లగూడెంలో జరిగిన మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి, ఐటీడీపీ కార్యదర్శి ఉండవల్లి బాలానందం మాతృ మూర్తి ఉండవల్లి కమలావతి పెద్దకార్యంనకు పలు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి నివాళులర్పించారు. కమలావతి తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. చింతకాయల విజయ్, గన్ని వీరాంజనేయులు, తోట సీతారామలక్ష్మి, గన్ని నాగగోపాలరావు, పుప్పాల శ్రీను, ఐటీడీపీ ప్రధాన కార్యదర్శులు శివకృష్ణ, నాయుడు నివాళులర్పించారు.

క్రైం వార్తలు

రైలు ఢీకొని వ్యక్తి మృతి

ఏలూరు క్రైం, మే 16 : ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ జంక్షన్ వద్ద వేలేరు రైల్వే గేటు సమీపంలో రైలు పట్టాలపై ఒక వ్యక్తి మృత దేహం ఉన్నట్లు అందిన సమాచారం మేరకు ఏలూరు రైల్వే ఎస్ఐ నరసింహారావు తన సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. ఏలూరు లోని వెంకటాపురం పంచాయతీ హనుమాన్ నగర్‌కు చెందిన పోలేటి రాధాకృష్ణ (46)గా గుర్తించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.

హత్య కేసులో వ్యక్తి అరెస్టు

టి.నరసాపురం, మే 16 : హత్య కేసులో వ్యక్తిని అరెస్టు చేసినట్లు జీలుగుమిల్లి సీఐటీ క్రాంతి కుమార్ తెలిపారు. టి.నరసాపురం పంచాయతీలోని తూర్పుగూడెంకు చెందిన రాయల వీరస్వామి భార్య నాగమణితో అదే తూర్పుగూడెంకు చెందిన పెసనగంటి మంగయ్య అనే మంగరాజు గత కొంతకాలంగా వివాహేతర సంబంధం కలిగి ఉన్న విషయం వీరస్వామికి తెలిసింది. అయితే అతనిని అడ్డు తొలగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 10వ తేదీ సాయంత్రం తూర్పుగూడెం శివారులో గల శ్మశానం సమీపంలో గల పామాయిల్ తోటలోకి వీరస్వామిని తీసుకువెళ్లి మందు తాగించిన మంగయ్య గొడవపడి వీరస్వామిని కత్తితో పొట్టలో పొడిచాడు. వీరస్వామిని గ్రామస్తులు కుటుంబ సభ్యులు చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారంతో టి.నరసాపురం ఎస్సై డి.దుర్గామహేశ్వరరావు హత్య నేరం పై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతున్న వీరాస్వామి ఈ నెల 12వ తేదీ రాత్రి మృతి చెందాడు. హత్య నేరంపై మంగరాజును తూర్పుగూడెంలోని అతని ఇంటివద్ద గురువారం అరెస్టు చేసి చింతలపూడి కోర్టులో హాజరు పరచగా జడ్జి 14 రోజులు రిమాండ్ విధించినట్లు సీఐ టి.క్రాంతికుమార్ తెలిపారు.

బూత్‌ల వారీగా పోలింగ్ ఇలా...

దెందులూరులో 87.68 శాతం

దెందులూరు: మండలంలో మొత్తం ఓటర్లు 56,301 మంది ఉండగా 49,373 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, మండలంలో 87,68 శాతం ఓటింగ్ నమోదైంది

గ్రామం	బుత్ నెం	ఓటర్లు	పోలైనవి
కొత్తకమ్మవారిగూడెం	29	733	685
చల్లచింతలపూడి	30	461	485
యాదవులపేట	31	721	677
పెరుగుగూడెం	32	727	657
ఎంపీపీ స్కూల్	33	703	663
తిమ్మనగూడెం	34	614	591
రామారావుగూడెం	35	965	879
రామారావుగూడెం	36	962	897
మేదినరావుపాలెం	37	945	875
మేదినరావుపాలెం	38	932	873
ధర్మారావుపేట	39	330	301
గోపన్నపాలెం	70	740	651
గోపన్నపాలెం	71	56	469
గాలాయగూడెం	72	1102	985
గాలాయగూడెం	73	952	880
నాగులదేవునిపాడు	74	852	738
నాగులదేవునిపాడు	75	1081	901
గంగన్నగూడెం	76	688	581
గుడికుంట	77	645	592
జోగన్నపాలెం	78	786	709
జోగన్నపాలెం	79	802	686
శ్రీరామవరం	80	1036	938
రామవరం	81	920	839
ముప్పవరం	82	363	339
కంఢ్రిగనరసింహపురం	83	581	547
సీతంపేట84	1180	1065	
సింగవరం	85	690	576
కొత్తగూడెం	86	1103	1007
కొమిరేపల్లి	87	492	464
దెందులూరు	88	1135	960
దెందులూరు	89	1105	918
అప్పారావుపాలెం	90	328	282
సత్యయనారాయణపురం		91	571
525			
దెందులూరు	92	1065	903
దెందులూరు	93	1106	885
దెందులూరు	94	1085	941
దెందులూరు	95	864	693
దెందులూరు	96	723	583
దెందులూరు	97	1240	1058
దెందులూరు	98	1092	901
సానిగూడెం	99	870	775
వేగవరం	100	1186	980
మసీదుపాడు	101	953	859
సోమవరప్పాడు	102	1353	1144
సోమవరప్పాడు	103	1425	1164
చల్లపల్లి	104	559	506
కొత్తపల్లి	105	753	691
కొత్తపల్లి	106	583	520
కొవ్వలి	146	915	825
కొవ్వలి	147	1147	1003
కొవ్వలి	148	811	702
కొవ్వలి	149	958	791
కొవ్వలి	150	1058	881
కొవ్వలి	151	876	757
కొవ్వలి	152	818	729
కొవ్వలి	153	971	848
దోసపాడు	154	729	641
దోసపాడు	155	810	739
పోతునూరు	156	887	768
పోతునూరు	157	715	603
పోతునూరు	158	1137	974
పోతునూరు	159	468	388
పోతునూరు	160	953	843
ఉండ్రాజవరం	161	840	743
పోతునూరు	162	541	471
కేథవరం	163	518	427
మొత్తం		56,301	49,373

జీలుగుమిల్లిలో 84.23 శాతం

జీలుగుమిల్లి, మే :16 : మండలంలో మొత్తం 24,735 ఓటర్లు ఉండగా 20,833 ఓట్లు పోలయ్యాయి. మహిళలు 11,214 , పురుషులు 9,618 ఇతరులు ఒకరు ఉన్నారు. 84.23 శాతం పోలింగ్ నమోదైంది.

గ్రామం	బూత్	ఓటర్లు	పోలైనవి	శాతం
రాచన్నగూడెం	99	887	832	93
శివగిరి	100	177	163	92
లంకాలపల్లి	101	1068	987	92
తెల్లవరం	102	300	234	78
పూచికపాడు	103	526	426	80
అంకన్నగూడెం	104	1266	1114	87
కామయ్యపాలెం	105	1292	1108	85
బొత్తప్పగూడెం	106	1048	889	84
జీలుగుమిల్లి	107	953	709	74
జీలుగుమిల్లి	108	951	774	81
జీలుగుమిల్లి	109	855	698	81
జీలుగుమిల్లి	110	669	592	88
తాటియాకులగూడెం	111	1112	947	85
బర్రింకలపాడు	112	552	473	85
దర్భగూడెం	113	1052	824	78
దర్భగూడెం	114	919	714	77
పాతపండువారిగూడెం	115	581	503	86
దర్భగూడెం	116	1021	786	76
వంకవారిగూడెం	117	1259	1101	87
వంకవారిగూడెం	118	121	110	90
పి.రాజవరం	119	746	656	87
పి.రాజవరం	120	622	532	85
పి.అంకంపాలెం	121	939	853	90
పి.నారాయణపురం	122	734	665	90
కొరుటూరు	123	655	565	86
టేకూరు	124	230	202	87
రౌతుగూడెం	125	821	745	90
ములగలంపల్లి	126	927	746	80
ములగలంపల్లి	127	1136	876	77
టి.గంగన్నగూడెం	128	914	749	81
పాములవారిగూడెం	129	451	357	79
స్వర్ణవారిగూడెం	130	839	735	87
మొత్తం		24,735	20,833	84.23

పెదపాడులో 83 శాతం

పెదపాడు, మే 16 : మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో మొత్తం 57,655 మందికి 48,358 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83 శాతం పోలైంది.

గ్రామం	బూత్ నెం.	ఓటర్లు	పోలైనవి	శాతం
వేంపాడు	129	1117	954	85
కొక్కిరపాడు	130	683	620	90
కొక్కిరపాడు	131	1058	924	87
కొక్కిరపాడు	132	1051	918	87
వట్లూరు	133	1005	747	94
వట్లూరు	134	791	631	79
వట్లూరు	135	1139	925	81
వట్లూరు	136	1016	815	80
వట్లూరు	137	1084	762	70
వట్లూరు	138	1014	814	80
వట్లూరు	139	1066	829	77
వట్లూరు	140	987	796	80
వట్లూరు	141	901	696	77
వట్లూరు	142	864	700	81
వట్లూరు	143	1411	1038	73
తాళ్లగూడెం	179	520	470	90
కొత్తూరు	180	946	858	90
కొత్తూరు	181	896	789	88
కొత్తూరు	182	763	694	90
పాతముప్పర్రు	183	667	586	87
పాతముప్పరు	184	786	709	90
ముప్పర్రు	185	704	660	93
కొత్తముప్పర్రు	186	817	744	91
కొత్తముప్పర్రు	187	585	542	92
పెదపాడు	188	1401	1182	84
పెదపాడు	189	1197	1021	85
పెదపాడు	190	1216	1022	84
పెదపాడు	191	1355	1123	82
పెదపాడు	192	1190	972	81
పాతపెదపాడు	193	812	734	90
నాయుడుగూడెం	194	938	816	86
నాయుడుగూడెం	195	978	865	88
కలపర్రు	196	763	684	89
కలపర్రు	197	860	772	89
కలపర్రు	198	889	811	91
పునుకొల్లు	199	769	700	91
ఏపూరు	200	1417	1209	85
ఏపూరు	201	1276	1044	81
ఏపూరు	202	1090	959	87
తిమ్మనీడు	203	881	727	82
తిమ్మనీడు	204	830	652	78
అప్పనవీడు	205	947	784	82
అప్పనవీడు	206	1045	880	84
అప్పనవీడు	207	1134	842	74
అప్పనవీడు	208	1124	936	83
అప్పనవీడు	209	1255	1085	86
అమృతలింగపేట	210	1016	883	86
వసంతవాడ	211	1042	900	86
వీరమ్మకుంట	212	949	818	86
వీరమ్మకుంట	213	971	795	81
వసంతవాడ	214	1045	941	90
వసంతవాడ	215	993	842	84
గోగుంట	216	453	410	90
కొణికి	217	513	482	93
వడ్డిగూడెం	218	1136	1052	92
సత్యవోలు	219	1113	1026	92
సత్యవోలు	220	987	897	90
సత్యవోలు	221	698	638	91
గుడిపాడు	222	701	632	90
మొత్తం	57,655	48,358		83

దుర్గంధం భరించలేకున్నాం

- పారిశుద్ధ లోపంతో ప్రజల పాట్లు
- నెల రోజులుగా కాలువను శుభ్రం చేయని సిబ్బంది

ఏలూరు టూ టౌన్, మే 16 : నగరంలోని 45వ డివిజన్‌లో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. మురుగు కాలువలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో నీరు పారక దుర్వాసన వెదజల్లుతుంది. అటుగా వెళ్లాలంటే ముక్కు మూసుకోవలసిందే. మున్సిపల్ సిబ్బంది ఎన్నికల విధులలో తలమునకలై ఉండడంతో పారిశుధ్య నిర్వహణను పట్టించుకోలేదు. నిత్యం శుభ్రం చేయాల్సిన మురుగు కాలువలు ఎన్నికల పనులలో మున్సిపల్ అధికారులు ఉండడంతో నిర్వహణపై శ్రద్ధ చూపలేదు. దీంతో కాలువలో మురుగు పేరుకుపోయి దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు పెరిగిపోవడంతో రాత్రివేళ్ల కంటిమీద కునుకు లేకుండా పోతుందంటున్నారు. తమ చిన్నారులు అనారోగ్యాల పాలవుతుండడంతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నామని ఆందోళన చెందున్నారు. తాత్కాలికంగా పూడిక తీయడం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలను స్థానికులు కోరుతున్నారు. ఈ కాలువకు గోడ లేకపోవడంతో ప్రమాదకరంగా ఉందని, తక్షణమై అధికారులు చర్యలు తీసుకుని కాలువకు ఇరువైపులా పటిష్టమైన గోడలు నిర్మించాలన్నారు. అలాగే 18వ డివిజన్ ఆర్‌సీఎం చర్చ్ లైన్ డ్రైనేజీలోని మురుగును, రోడ్ల పై చెత్తను కొన్ని రోజుల నుంచి ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్లపై చెత్తను, డ్రైనేజీని శుభ్రం చేయాలని కోరుతున్నారు.



మురుగు పారడం లేదు



ప్రధాన కాలువ నిర్మాణ లోపం కారణంగా మురుగు పారడం లేదు. రోజుల తరబడి చెత్త తొలగించడం లేదు. దీంతో దుర్వాసన భరించలేక పోతున్నాం. కాలువ నీరు పారేలా, ప్రతి రోజు శుభ్రం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- గొంతిన రామకృష్ణ, 43వ డివిజన్

కాలువను మళ్లీ నిర్మించాలి



మురుగు కాలువ కట్టి చాలా ఏళ్లయ్యింది. కాలువ కూడా చిన్నది. నిర్మాణ లోపం కారణంగా మురుగు పారడంలేదు. కాలువను మళ్లీ నిర్మిస్తేనే సమస్య పరిష్కారమవుతుంది. కాలువ పక్కనే ఉన్న మాసం దుకాణదారులు వ్యర్థాలను కాలువలో వేస్తున్నారు. దీంతో దుర్గంధం మరింత పెరిగిపోతుంది.

- కర్రి లక్ష్మి, కొత్తపేట, ఏలూరు



గుండుగొలనులో డెంగీ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఏలూరు రూరల్, మే 16: ప్రజలంతా పరిసరాల పరిశుభ్రత ఆచరించటం ద్వారా డెంగ్యూరహిత సమాజం స్థాపించటం పెద్దకష్టమేమి కాదని, ఏలూరు జిల్లా హెల్త్, వెలనెస్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ పూర్ణచంద్రరావు అన్నారు. జాతీయ డెంగీ డే కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహిచారు. డెంగీ జ్వరకారక దోమ మంచినీటి నిల్వ ప్రాంతాల్లో పెరుగుతుందని ప్రజలంతా వారానికి ఒకసారి ఫ్రై డే, డ్రైడే ఆచరించాలని సూచించారు. తీవ్రమైన జ్వరం, కండరాల నొప్పులు, కనుగుడ్డులోని నొప్పులతో బాధపడు తుంటే డెంగీ జ్వరం కావచ్చని, అశ్రద్ధ చేయకుండా దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వేళాలన్నారు. అడ్మినిస్ట్రేటివ్ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ సిబ్బంది అంకిత భావంతో పనిచేసి డెంగీ నిర్మూలనలో కీలక భాగస్వామి కావాలని సూచించారు.

ధాన్యం బకాయిలు చెల్లించండి

ఏలూరు టూ టౌన్, మే 16: రబీ ధాన్యం బకాయి సొమ్ములు రైతులకు చెల్లించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అన్నే భవన్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ ధాన్యం బకాయి సొమ్ములు చెల్లించ కపోవడం వలన అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పంట సాగుకు చేసిన అప్పులు తీర్చలేక రైతులు అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. రుతుపవనాలు ముందే వస్తాయన్న ప్రకటనల నేపథ్యంలో ఖరీఫ్ సాగుకు సన్నద్ధం కావల్సిన అవసరం ఉందన్నారు. వెంటనే సొమ్ములు రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ చేయాలన్నారు. జిల్లాలో 80 వేల ఎకరాలు రబీలో పంట సాగు చేయగా 3.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరుగుతుందని అంచనా వేశారన్నారు. కానీ అధికారులు 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రకటించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. గోనె సంచులు సరిపడ అందించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ పోతురాజు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు. .



పవర్ గ్రిడ్ డిప్యూటీ మేనేజరు శివనాగేశ్వరరావు, అన్నపూర్ణ, శోభన్‌బాబు

నాప్కిన్ ఇన్సెనిరేటర్ బహూకరణ

ఆగిరిపల్లి, మే 16: తోటపల్లి గ్రామంలో గల ప్రీ హైస్కూల్ పాఠశాలకు నున్న పవర్‌గ్రిడ్ యాజమాన్యం వారు నాప్కిన్ ఇన్సెనిరేటర్ బహూకరించారు. ఇది విద్యార్థినులు వాడేసిన శానిటరీ న్యాప్కిన్లను డిస్పోస్ చేస్తుందని ఉపాధ్యాయిని అన్నపూర్ణ తెలిపారు. అన్నపూర్ణ ద్వారా పలు దఫాలు నున్న పవర్‌గ్రిడ్ యాజమాన్యం వారు ఈ పాఠశాలకు ఏదో ఒక రూపేణా సాయం అందిస్తున్నారని హెచ్‌ఎం టి.శోభన్‌బాబు తెలిపారు. ఈ వితరణ పట్ల గ్రామస్థులు అన్నపూర్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ సర్పంచ్ అంద్రాజు కృష్ణమూర్తి మృతి



కృష్ణమూర్తి (ఫైల్)

కలిదిండి, మే 16 : మట్టగుంట మాజీ సర్పంచ్ అంద్రాజు కృష్ణమూర్తి (69) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అంద్రాజు శ్రీనివాస్, టీడీపీ మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి, మట్టగుంట, పెదలంక, కొండగి సర్పంచ్‌లు అంద్రాజు రత్నమణి, మోకా లక్ష్మీరామకృష్ణ, తిరుమలశెట్టి జ్యోతి తదితరులు కృష్ణమూర్తి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

యువతి అదృశ్యంపై కేసు

ముసునూరు, మే 16: యువతి అదృశ్యంపై ముసునూరు పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ పి.వాసు తెలిపిన వివరాలివి.. ముసునూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి ఏలూరులోని సత్రంపాడులో ఉన్న ఓ దుకాణంలో మూడు నెలలుగా పనిచేస్తుంది. ఆ ప్రాంతానికి చెందిన బి.అశోక్ అనే వ్యక్తి అదే దుకాణంలో పనిచేస్తున్నాడు. వీరి పరిచయం ప్రేమగా మారింది. అశోక్‌కు ఇంతకుముందే వివాహమైయింది. ఈ విషయం తెలిసిన తల్లిదండ్రులు యువతిని దుకాణానికి వెళ్లనివ్వ కుండా ఆపేశారు. ఈ నేపథ్యంలో ఈనెల 12వ తేదీన యువతి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబసభ్యులు, బంధువుల ఇళ్లల్లో ఆరా తీసినా ఆచూకీ కానరావడంతో అశోక్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వాసు తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

ఏలూరు క్రైం, మే 16 : ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ జంక్షన్ వద్ద వేలేరు రైల్వే గేటు సమీపంలో రైలు పట్టాలపై ఒక వ్యక్తి మృత దేహం ఉన్నట్లు అందిన సమాచారం మేరకు ఏలూరు రైల్వే ఎస్‌ఐ నరసింహారావు తన సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. ఏలూరు లోని వెంకటాపురం పంచాయతీ హనుమా న్ నగర్‌కు చెందిన పోలేటి రాధాకృష్ణ (46)గా గుర్తించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.

సచివాలయ భవనాలు పూర్తయ్యేదెప్పుడో ?

- పునాదుల స్థాయిలోనే నిలిచిన వైనం
- పంచాయతీ కార్యాలయంలోనే సచివాలయ సిబ్బంది విధులు

ముదినేపల్లి, మే 16 : ముదినేపల్లి మండలంలో పలు గ్రామ సచివాలయాల భవనాల నిర్మాణాలు పలు స్థాయిలో ఏళ్ల తరబడి నిలిచి పోయాయి. మండల కేంద్రమైన ముదినేపల్లిలో నంబరు-1 సచివాలయ భవన నిర్మాణం పునాదుల స్థాయిలోనే నిలిచిపోయింది. రెండేళ్ల క్రితం సుమారు రూ.46 లక్షలతో చేపట్టిన ఈ భవన నిర్మాణం బేస్‌మెంట్‌పై పిల్లర్లు ఒక లేయర్ వేశాక నిలిపేశారు. అప్పటి వరకు జరిగిన నిర్మాణా నికి రూ.3 లక్షల బిల్లు కూడా చెల్లించారు. తిరిగి భవన నిర్మాణం కొనసా గించలేదు. ముదినేపల్లి-2 సచివాలయ కార్యాలయ భవన నిర్మాణం కూడా చివరి దశకు చేరుకుంది కానీ పూర్తి కాలేదు. దీంతో రెండు సచివాలయాల సిబ్బంది గ్రామ పంచాయతీ కార్యాలయం లోనే విధులను నిర్వహించాల్సి వస్తుంది. ఇరుకు గదుల్లో విధులను నిర్వహించడం ఇబ్బందికరంగా ఉంది. గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు రెండు సచివాలయాల సిబ్బంది ఒక్క భవనంలోనే విధులు నిర్వహిస్తున్నారు.



పునాదుల స్థాయిలోనే నిలిచిన ముదినేపల్లి-1 సచివాలయ భవనం

గ్రంథాలయం వద్ద చెత్త తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ముదినేపల్లి, మే 16 : ముదినేపల్లిలో శాఖ గ్రంథాలయం వద్ద పరిశుభ్రతను పెంచేందుకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకున్నారు. 'చదువు కొనేదెలా' అన్న శీర్షికన ఆ గ్రంథాలయ పరిసరాల్లో నెలకొన్న అపారిశుద్యంపై గురువారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తకు స్పందించిన ఈవోపీఆర్‌డీ లక్ష్మీనారాయణ పరిశుభ్రతను పాటించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రంథాలయం పక్కనే ఉన్న చెత్తను తొలగించి, డ్రెయిన్‌లో నిల్వ ఉన్న నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకుని శానిటేషన్ చేయించారు. ఆ ప్రాంతంలో చెత్తకుప్పలు వేయవద్దని పరిసర గృహాల వారికి తెలిపారు.



గ్రంథాలయం వద్ద శానిటేషన్ చేసిన పంచాయతీ అధికారులు

కైకలూరు మండలంలో 85 శాతం పోలింగ్

కైకలూరు, మే 16: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కైకలూరు మండలంలోని పోలింగ్ బూత్‌లలో గతంలో కంటే పోలింగ్ శాతం పెరిగింది. కైకలూరు మండలంలో 51,165 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ శాతం 85 శాతం నమోదైంది. మొత్తం 62 పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ నిర్వహించారు. గ్రామాల వారీగా పోలింగ్ వివరాలివి..

గ్రామం	బూత్ నంబరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	ఓటింగ్ శాతం
కైకలూరు	111	1230	967	78.62
కైకలూరు	112	984	754	75.71
కైకలూరు	113	961	777	80.85
కైకలూరు	114	985	810	82.23
కైకలూరు	115	753	610	81.01
కైకలూరు	116	814	570	70.02
కైకలూరు	117	747	567	75.90
కైకలూరు	118	806	634	78.66
కైకలూరు	119	1331	1012	76.03
కైకలూరు	120	766	604	78.85
కైకలూరు	121	598	486	81.27
కైకలూరు	122	687	566	82.39
కైకలూరు	123	1011	849	83.98
కైకలూరు	124	1006	811	80.62
కైకలూరు	125	944	695	73.62
కైకలూరు	126	988	727	73.58
ఆటపాక	127	931	702	75.40
ఆటపాక	128	872	666	76.38
ఆటపాక	129	1463	1183	80.86
ఆటపాక	130	1294	1012	78.21
ఆటపాక	131	1273	1098	86.25
గోనెపాడు	132	1029	887	86.20
భుజబలపట్నం	133	1050	991	86.17
భుజబలపట్నం	134	1040	930	89.42
భుజబలపట్నం	135	637	530	83.20
నత్తగుల్లపాడు	136	1245	1026	82.41
చటాకాయ్	137	1102	960	87.11
వదర్లపాడు	138	958	889	92.80
వదర్లపాడు	139	640	564	88.13
పల్లెవాడ	140	967	828	85.63
పల్లెవాడ	141	1043	898	86.10
శృంగవరప్పాడు	142	1311	1152	87.87
శృంగవరప్పాడు	143	1213	1046	86.23
గుమ్మళ్ళపాడు	144	1039	865	83.25
పందిరిపల్లిగూడెం	145	1280	1028	80.31
పందిరిపల్లిగూడెం	146	1316	1131	85.94
చిన్నకొట్టాడ	147	1160	1013	87.33
జంగంపాడు	148	755	709	93.91
కొట్టాడ	149	478	421	88.08
పెంచికలమర్రు	150	1065	984	92.39
వడ్లకూటితిప్ప	151	716	617	86.17
ఆలపాడు	152	838	778	92.84
ఆలపాడు	153	626	587	93.77
సోమేశ్వరం	154	778	688	88.43
దొడ్డిపట్ల	155	929	827	89.02
దొడ్డిపట్ల	156	373	329	88.20
రామవరం	157	1125	975	86.67
సీతనపల్లి	158	1132	1010	89.22
వరహాపట్నం	159	1245	1092	87.71
వరహాపట్నం	160	1010	876	86.73
రాచపట్నం	161	914	803	87.86
రాచపట్నం	162	913	971	86.64
గోపవరం	163	810	683	84.32
గోపవరం	164	855	761	89.01
తామరకొల్లు	165	1278	1170	91.55
తామరకొల్లు	166	955	890	89.45
వింజరం	167	1347	1208	89.68
ఆచవరం	168	971	900	92.69
ఆచవరం	169	820	772	94.15
శ్యామలాంబపురం	170	581	547	94.15
వేమవరప్పాడు	171	1057	966	91.39
వేమవరప్పాడు	172	1015	952	93.79

మండవల్లి మండలంలో 87.9 శాతం పోలింగ్

మండవల్లి, మే 16: మండవల్లి మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో ఏర్పాటుచేసిన 49 పోలింగ్ బూత్‌లలో 39,212 మంది ఓటర్లు కాగా 34,451మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 87.9శాతం నమోదైంది. మండలంలోని బూత్‌ల వారీగా వివరాలివి..

గ్రామం	బూత్ నంబరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	ఓటింగ్ శాతం
శింగనపూడి	1	637	528	82.89
శింగనపూడి	2	432	343	79.40
ఉనికిలి	3	1066	974	91.37
మూలపేట	4	775	640	82.58
ఇంగిలిపాకలంక	5	1068	965	90.36
ఇంగిలిపాకలంక	6	839	727	86.65
పెనుమాకలంక	7	784	681	86.86
పెనుమాకలంక	8	890	826	92.81
మణుగులూరు	9	607	530	87.31
కొవ్వాడలంక	10	774	684	88.37
కొవ్వాడలంక	11	680	603	88.68
చింతపాడు	12	617	567	91.90
చింతపాడు	13	699	645	92.27
దెయ్యంపాడు	14	749	692	92.39
లోకుముడి	15	939	770	82.00
లోకుముడి	16	974	820	84.19
చావలిపాడు	17	1293	1093	84.53
భైరవపట్నం	18	793	700	88.27
భైరవపట్నం	19	820	683	83.29
భైరవపట్నం	20	941	845	89.80
అప్పాపురం	21	464	419	90.30
ప్రత్తిపాడు	22	398	370	92.96
తక్కెళ్ళపాడు	23	1085	968	89.22
నుచ్చుమిల్లి	24	882	784	88.89
పులపర్రు,పిల్లిపాడు	25	997	886	88.87
పులపర్రు,పిల్లిపాడు	26	729	653	89.57
లింగాల	27	987	885	89.67
లింగాల	28	981	865	88.18
కొనుకొల్లు	29	1026	867	84.50
కానుకొల్లు	30	1146	1065	92.93
కానుకొల్లు	31	655	605	92.37
శివారు అల్లినగరం				
కానుకొల్లు శివారు	32	374	335	89.57
ఎస్సీ కాలనీ				
చింతలపూడి	33	438	386	88.13
పుట్లచెరువు	34	717	630	87.87
మోదుగుమూడి				
పుట్లచెరువు	35	716	636	88.83
,మోదుగుమూడి				
కొమ్మళ్ళపూడి	36	574	504	87.80
మూడుతాళ్ళపాడు	37	738	678	91.87
మండవల్లి	38	1092	900	82.42
మండవల్లి	39	1099	957	87.08
మండవల్లి	40	966	812	84.06
మండవల్లి	41	560	489	87.32
పెరికేగూడెం	42	858	772	89.98
పెరికేగూడెం	43	995	916	92.06
పెరికేగూడెం	44	986	857	86.72
కొర్లపాడు	45	316	274	87.26
గన్నవరం	46	1139	1041	91.40
మోఖసాకలవపూడి	47	387	346	89.41
అయ్యవారిరుద్రవరం	48	773	710	91.85
అయ్యవారిరుద్రవరం	49	759	695	91.57

కలిదిండి మండలంలో 88 శాతం పోలింగ్

కలిదిండి, మే 16 : కలిదిండి మండలంలో మొత్తం 56,815 మంది ఓటర్లు ఉండగా, సార్వత్రిక ఎన్నికల్లో 49,842 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ శాతం 88 శాతం నమో దైంది. మొత్తం 63 బూత్‌ల్లో ఓటింగ్ నిర్వహించారు. ప్రతీ బూత్‌లో అధికసంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. ఇక గ్రామాల వారీగా ఓటింగ్ సరళి..

గ్రామం	బూత్ నంబరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	ఓటింగ్ శాతం
ఆరుతెగలపాడు	173	1196	1036	86.62
కాళ్లపాలెం	174	835	747	89.46
కాళ్లపాలెం	175	776	697	89.82
కొండూరు	176	775	689	88.90
కొండూరు	177	603	552	91.54
తాడినాడ	178	1091	952	87.26
తాడినాడ	179	1200	1120	93.33
పల్లెపాలెం	180	790	710	89.87
తాడినాడ చెరువు				
తాడినాడ	181	835	690	82.63
హరిజనవాడ				
విభరామపురం	182	771	668	86.64
సున్నంపూడి	183	810	745	91.98
పోతుమర్రు	184	937	773	82.50
పోతుమర్రు	185	650	538	82.77
పరమనందుని పేట	186	854	771	90.28
గొల్లగూడెం	187	722	618	85.60
పోతుమర్రు చెరువు				
గోపాలపురం	188	899	831	92.44
వెంకటాపురం	189	662	594	89.73
మూల ఉప్పరగూడెం	208	739	631	85.39
మూల ఉప్పరగూడెం	209	941	815	86.61
పెదలంక చెరువు				
అప్పారావుపేట	210	421	313	74.35
అప్పారావుపేట	211	1159	1042	59.91
కోరుకొల్లు	212	1267	1109	87.53
కోరుకొల్లు	213	1089	946	86.87
కోరుకొల్లు	214	847	699	82.53
కోరుకొల్లు	215	907	786	86.66
కోరుకొల్లు	216	974	815	83.68
కోరుకొల్లు	217	1005	919	91.44
కోరుకొల్లు	218	282	248	87.94
ఆవకూరు	219	897	749	83.50
కొచ్చెర్ల	220	969	858	88.54
కోట కలిదిండి	221	1307	1130	86.46
కోట కలిదిండి	222	1302	1106	84.95
కోట కలిదిండి	223	1245	1088	87.39
రామిరెడ్డి నగర్	224	973	827	84.99
కలిదిండి చెరువు				
గుర్వాయిపాలెం	225	591	488	82.57
(కలిదిండి చెరువు)				
గుర్వాయిపాలెం	226	720	635	88.19
కలిదిండి	227	867	805	92.85
కలిదిండి	228	1123	1022	91.01
పల్లిపాలెం	229	961	895	93.13
(కలిదిండి చెరువు)				
యడ్లవల్లి	230	473	429	90.70
మట్టగుంట	231	820	741	90.37
మట్టగుంట	232	761	676	88.83
పెదలంక	233	733	669	91.27
పెదలంక	234	622	581	93.41
పెదలంక	235	1144	979	85.58

ముదినేపల్లి మండలంలో 90 శాతం పోలింగ్

ముదినేపల్లి, మే 16 : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని ముదినేపల్లి మండలంలో 90 శాతం ఓటింగ్ నమోదైంది. ఇప్పటి వరకు జరిగిన సార్వత్రిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో రికార్డును సృష్టించింది. నియోజకవర్గంలో ఓటింగ్ శాతం నమోదులో ముదినేపల్లి మండలం ప్రథమ స్థానంలో నిలిచింది. మండలంలో 49,377 మంది ఓటర్లు ఉండగా, 44,308 మంది ఓటు వేయగా, హోమ్ ఓటింగ్‌లో 48 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెనుమల్లి బూత్‌లో 96 శాతం గరిష్ఠంగా ఓటింగ్ నమోదు కాగా, ముదినేపల్లిలోని 56వ నంబరు బూత్‌లో 78 శాతం కనిష్ఠ ఓటింగ్ నమోదైంది. మండలంలో 95 శాతంపైన మూడు బూత్‌ల్లో 90 నుంచి 95 శాతం మధ్య 27 బూత్‌ల్లో పోలింగ్ నమోదైంది. మండలంలో బూత్‌ల వారీగా వివరాలివి..

గ్రామం	బూత్ నంబరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	ఓటింగ్ శాతం
పెదపాలపర్రు	50	1150	978	85.04
పెదపాలపర్రు	51	1005	932	92.74
కోడూరు	52	1119	984	87.94
చినపాలపర్రు	53	724	673	92.96
ముదినేపల్లి	54	853	709	83.12
ముదినేపల్లి	55	738	622	84.28
ముదినేపల్లి	56	949	737	77.66
ముదినేపల్లి	57	1181	918	77.73
అన్నవరం	58	746	682	91.42
దేవరం	59	302	284	94.04
దాకరం	60	517	481	93.04
పేరూరు	61	800	740	92.50
పెయ్యేరు	62	833	744	89.32
రంగాపురం	63	1111	935	84.16
అప్పారావుపేట	64	442	398	90.05
గురజ	65	856	809	94.51
గురజ	66	793	710	89.53
గురజ	67	874	793	90.73
గురజ	68	944	833	88.24
పెనుమల్లి	69	965	925	95.85
సంకర్షణపురం	70	512	486	94.92
కాకరవాడ	71	1057	974	92.15
చేవూరు	72	757	678	89.56
శ్రీహరిపురం	73	964	864	89.44
చేవూరుపాలెం	74	718	673	93.73
సింగరాయపాలెం	75	1230	1140	92.68
పెదగొన్నూరు	76	917	821	89.53
పెదగొన్నూరు	77	696	627	88.65
విశ్వనాద్రిపాలెం	78	750	704	93.87
ఉప్పరగూడెం	79	652	609	93.40
వణుదుర్రు	80	970	857	88.35
వణుదుర్రు	81	717	652	90.93
వడాలి	82	1025	944	92.10
వడాలి	83	952	856	89.92
వడాలి	84	947	886	91.62
కోమర్రు	85	626	557	88.98
పెదకామనపూడి	86	555	502	90.45
చిన్నకామనపూడి	87	601	574	95.51
చిగురుకోట	88	927	812	87.59
చిగురుకోట	89	985	901	91.47
గంగాపురం	90	950	856	90.11
కొర్రగుంటపాలెం	91	1019	899	88.22
కొర్రగుంటపాలెం	92	929	856	81.38
ఈడేపల్లి	93	636	583	91.67
అల్లూరు	94	585	523	89.40
అల్లూరు	95	625	566	90.56
బొమ్మినంపాడు	96	802	686	85.54
బొమ్మినంపాడు	97	756	673	89.02
గొల్లగూడెం	98	1151	1052	91.40
ములకపల్లి	99	503	474	94.23
ప్రొద్దువాక	100	478	425	88.91
బొబ్బిలిగూడెం	101	472	416	88.14
దేవపూడి	102	998	904	90.58
వాడవల్లి	103	771	626	89.30
వాడవల్లి	104	543	477	87.85
వి.రావిగుంట	105	260	244	93.85
ఊటుకూరు	106	795	726	91.32
నారాయణపురం	107	904	806	89.16
వైవాక	108	1032	887	85.95
వైవాక	109	917	799	87.13
వైవాక	110	839	746	88.92

19న జిల్లా రచయితల సంఘం వార్షికోత్సవం

ఏలూరు కల్చరల్, మే 16: వివిధ రంగాల్లో ఏలూరు ఔనత్యాన్ని కాపాడిన ప్రతిభావంతులను స్మరించుకుంటూ ఈ నెల 19న వైఎంహెచ్ఏ ప్రాంగణంలో జిల్లా రచయితల సంఘం నాలుగో వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు, సంఘ కార్యదర్శి నాగాస్త్ర, కోశాధికారి లంకా వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నలుగురు ప్రతిభావంతులకు పురస్కార ప్రదానం జరుగుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తొలి చరిత్ర కారుడు ఏలూరుకు చెందిన కావలి బుర్రయ్యను స్మరించు కుంటూ ఆయన పేరుమీద వీకేఎస్ఆర్ అయ్యంగారికి, బండ కనకలింగేశ్వరరావుకు, చల్లపల్లి సీతాదేవి తదితరులకు పుర స్కారాలు ప్రదానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె.వెంకటరమణమూర్తి, సాహితీవేత్త జి.సాంబశివరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

శిథిలావస్థలో ఎమ్మార్సీ భవనం

కలిదిండి, మే 16 : కలిదిండిలోని మండల విద్యావనరుల కేంద్రం (ఎమ్మార్సీ) భవనం శిథిలావస్థకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. పదేళ్ల క్రితం ఈ భవనాన్ని నిర్మించారు. భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లే పదేళ్లకే శ్లాబ్ పెచ్చులూడి పడుతున్నాయని, గోడలు బీటు వారాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొద్దిపాటి వర్షానికే శ్లాబ్ లీకేజీ కావడంతో రికార్డులు, కంప్యూటర్లు తడిచిపోతున్నాయి. పలుమార్లు శ్లాబ్ పెచ్చులూడి పడడంతో సిబ్బంది గాయాల పాలవుతున్నారు. ఈనెల 8న ఎమ్మార్సీ భవనం శ్లాబ్ పెచ్చులూడి పడడంతో ఎంఈవో ప్రభాకర్‌బాబు తీవ్ర గాయాలపాలయ్యాడు. 2022లో కూడా ఇదేవిధంగా శ్లాబ్ పెచ్చులూడి సిబ్బందికి గాయాలయ్యాయి. కంప్యూటర్లు ధ్వంసమయ్యాయి. కిటికీల తలుపులు ఊడిపోయాయి. శ్లాబ్, పిల్లర్లు పగుళ్లు రావడంతో ఇనుప చువ్వలు బయటపడ్డాయి. ఏ క్షణంలో కుప్పకూలిపోతుందోనని సిబ్బంది బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ఆ భవనానికి తాత్కాలిక మరమ్మతులు చేసినప్పటికీ ఫలితం ఉండదని భవనాన్ని పూర్తిగా కూల్చివేసి దాని స్థానంలో నూతన ఎమ్మార్సీ భవన నిర్మించాలని పలుమార్లు సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించినప్పటికీ జాప్యం జరుగుతుండడంతో విద్యాశాఖ అధికారులు, సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నూతన ఎమ్మార్సీ భవనాన్ని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



శిథిలావస్థలో ఉన్న ఎమ్మార్సీ భవనం (ఇన్‌సెట్‌లో) పెచ్చులూడిన శ్లాబ్

క్రీడాకారుల ఎంపిక

ఏలూరు స్పోర్ట్స్, మే 16: విజయవాడ మేరీస్ స్టెల్లా కళాశాలలో ఈ నెల 21 నుంచి 24 వరకు రాష్ట్ర స్థాయి ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ యూత్ బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా బాలికల జట్టును ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షుడు కె.కృష్ణారెడ్డి, కార్యదర్శి జి.శ్రీను తెలిపారు. స్థానిక కస్తూరిబా మున్సిపల్ గరల్స్ హైస్కూల్లో ఎంపికలు జరిగాయన్నారు. ఎ.రిత్విక, పి.జయశ్రీ, జి.పూజిత, పి.నందిని, ఎస్.రేణుక, ఎస్.సాయిభవాని, డి.అమృత, దేవిశ్రీ, జి.సరిత, కె.పూజిత, జి.ఏసమ్మ, ఎ.రియా, స్టాండ్‌బైగా టి.లహరి, ఎంవీడీ భార్గవి, టి.పూజితలను ఎంపిక చేసినట్లు ట్రెజరర్ మురళీకృష్ణ తెలిపారు.



పాల ఉత్పత్తిదారుల ఆర్థికాభివృద్ధికి కృషి

- కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ ఆంజనేయులు

ముదినేపల్లి రూరల్, మే 16: పాల ఉత్పత్తిదారుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ శ్రీచలసాని ఆంజనేయులు అన్నారు. గురువారం చిగురుకోట సంఘానిన సందర్శించి పాల ఉత్పత్తిదారుల సమస్యలు అడిగి తెలుసుకుని పాల ఉత్పత్తిదారులకు మేలైన యాజమాన్య పద్ధతులు, మెరుగైన పశుపోషణకు సంబంధించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తి దారుల సంక్షేమానికి కృష్ణామిల్క్ యూనియన్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతి నాలుగు మాసాలకు పది శాతం చొప్పున ధర వ్యత్యాసం (బోనస్) పంపిణీ చేస్తున్నామని, క్షీర బంధు, కల్యాణమస్తు, ప్రతిభ వంటి పథకాలతో పాటు పశువులకు ఉచితంగా పశువైద్యశిబిరాలు అందిస్తున్నాయని, సబ్సిడీపై 20శాతం ప్రొటీన్ గల పశుదాణా పశువులకు మేలుజాతి కృత్రిమ గర్భోత్పత్తి సేవలు అందిస్తున్నామన్నారు. గుడ్లవల్లేరు పాల శీతలీకేంద్రం మేనేజరు తోట సత్యనారాయణ, సంఘం అధ్యక్షుడు బొబ్బా వెంకటరత్నం, సూపర్‌వైజర్ గోపిరాజు, సెమెన్ వర్కర్ నాగేశ్వరరావు, కార్యదర్శులు మురళీబాబు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.